DATE: 27-03-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 2
సంచిక(Issue) : 267
పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

ఆదివారం 27 మార్చి, 2022

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,



యాదాద్రిలో మంత్రి పర్యటన
కుంభసంప్రోక్షణపై సమీక్ష 2లో



రాజీవ్ స్వగృహాలో సమస్యలు పరిష్కరిస్తాం
బండ్లగూడలో ప్లాట్లను పరిశీలించిన సీఎస్ 2లో

## రాజీనామా చేసే యోచనలో పాక్ ప్రధాని?

### నేడు కీలక నిర్ణయం ప్రకటించే అవకాశం
### విశ్వాస పరీక్షకు ముందే గద్దె దిగనున్న ఇమ్రాన్



న్యూఢిల్లీ,మార్చి26: పాకిస్తాన్ ప్రధానమంత్రి ఇమ్రాన్‌ఖాన్‌పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై ఉత్కంఠ కొనసాగుతోంది. పాకిస్తాన్ జాతీయ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైన మొదటి రోజునే అవిశ్వాస తీర్మానం చర్చకు వస్తుందని అందరూ భావించారు. అయితే సమావేశాలు ప్రారంభమైన కొద్ది సేపటికే సభ సోమవారానికి వాయిదా వేసి అందరినీ ఆశ్చర్యపరిచారు స్పీకర్ అసద్ కైసర్. దీంతో ప్రధానిపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానంపై సోమవారమే చర్చ జరగనుంది. దీంతో అప్పటివరకు ప్రధాని ఇమ్రాన్‌ఖాన్ కు

### ప్రధాని మోడీతో సమావేశం కోరిన
## చైనా విదేశాంగ మంత్రి
### సున్నితంగా తిరస్కరించిన ప్రభుత్వం

న్యూఢిల్లీ,మార్చి26: ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో సమావేశాన్ని ఏర్పాటు చేయాలని భారత్ పర్యటనకు గురువారం వచ్చిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యీ చేసిన విజ్ఞప్తిని భారత ప్రభుత్వం సున్నితంగా తిరస్కరించింది. వాంగ్ దాదాపు రెండేళ్ళ తర్వాత ఆకస్మికంగా భారత్ పర్యటనకు వచ్చారు. తూర్పు లడఖ్‌లో భారత్–చైనా మధ్య - మిగతా 2లో



## ఉక్రెయిన్ ఆరోగ్య కేంద్రాలపై 72సార్లు దాడి
### రష్యా యుద్ధంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి 5లో

### విద్యాయజ్ఞంలో
# భాగస్వాములు కావాలి
## ఎన్నారైలకు కేటీఆర్ పిలుపు

- 26 వేల ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి కృషి
- రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో పురోగతి
- తెలంగాణలో ఫార్మారంగానికి పెద్దపీట
- లైఫ్‌సైన్సెస్ రంగంలో పురోగమిస్తున్న హైదరాబాద్
- టాప్ ఫార్మ కంపెనీలతో మంత్రి కేటీఆర్ చర్చలు

హైదరాబాద్,మార్చి26: ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో కొనసాగుతోన్న విద్యా యజ్ఞంలో ఎన్ఆర్ఐలు భాగస్వామ్యం కావాలని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖల మంత్రి కేటీఆర్ పిలుపునిచ్చారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు చేపట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం అమలు చేస్తున్నట్లు కేటీఆర్ వివరించారు. న్యూజెర్సీలోని ఎడిషన్ టౌన్ షిప్‌లో మన ఊరు మన బడి ఎన్ఆర్ఐ పోర్టల్‌ను కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేసీఆర్ చేపట్టిన విద్యా యజ్ఞానికి తెలంగాణ ప్రవాసులు భారీగా విరాళాలు ప్రకటించారు. ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు, వాటి రూపురేఖలను మార్చేందుకు సీఎం కేసీఆర్ కంకణం కట్టుకున్నారని తెలిపారు. అది నిజానికి మన ఊరు ? మన బడి కార్యక్రమం కాదు.. విద్యా యజ్ఞం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఈ యజ్ఞంలో భాగంగా 26 వేల ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నట్లు ప్రకటించారు. ఇందు కోసం రూ. 7,300 కోట్లు కేటాయించారని తెలిపారు. ఎన్ఆర్ఐలు కూడా తాము చదువుకున్న పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కేటీఆర్ కోరారు. 21 ఏండ్ల క్రితం ఏర్పడ్డ ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఆ రాష్ట్రాలు ఇంకా కుదుటపడలేదు. కానీ ఏడున్నరేండ్లలో తెలంగాణ ఎంతో అభివృద్ధి సాధించిందని తెలిపారు. 2014లో తెలంగాణ తలసరి ఆదాయం రూ. లక్షా 24 వేలు ఉంటే.. ఏడేండ్ల తర్వాత రూ. 2 లక్షల 78 వేలకు పెరిగిందన్నారు. జీఎస్‌డీపీ 2014లో రూ. 4.9 లక్షల కోట్లు కాగా, ప్రస్తుతం రూ. 11.54 లక్షల కోట్లకు చేరిందన్నారు. కేంద్రం నుంచి ఎలాంటి సహకారం లేకున్నా.. తెలంగాణ రాష్ట్రం కేసీఆర్ నాయకత్వంలో ఎంతో పురోగతి సాధించింది. భౌగోళికంగా అతిపెద్ద 11వ రాష్ట్రం తెలంగాణ. జనాభా పరంగా 12వ రాష్ట్రం. దేశానికి ఆదాయం సమకూరుస్తున్న అతి పెద్ద రాష్ట్రాల్లో తెలంగాణ 4వ రాష్ట్రంగా ఉందని ఆర్బీఐ నివేదికలో వెల్లడైందన్నారు. - మిగతా 2లో



### వడ్ల కొనుగోళ్లపై కేంద్రం దిగిరాకుంటే
# తడాఖా చూపుతాం

హైదరాబాద్,మార్చి26: ధాన్యంసేకరణలో కేంద్రం సానుకూల నిర్ణయం తసీఉకోకుంటే ఉగగాది తరవాత కేంద్రానికి చేదు అనుభవమేమిటో రుచి చూపిస్తామని తెలంగాణ మంత్రులు ఘాటుగా హెచ్చరించారు. తెలంగాణ ధాన్యాన్ని కొనాల్సిందేనని,



- ఉగాది తరవాత కేంద్రానికి చేదు రుచి చూపిస్తాం
- ధాన్యం కొనుగోళ్లపై అదేపనిగా తెలంగాణకు అవమానాలు
- నూకలు తినమంటూ పీయూష్ గోయల్ వెక్కిరింపు వ్యవహారాలు
- తెలంగాణ ప్రయోజనాలను పట్టించుకోని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి
- వడ్లు వేయమన్న బండి సంజయ్ ఏం మాట్లాడుతున్నాడో తెలియదు
- కెసిఆర్ ఆదేశాలతో కేంద్రంపై ఉద్యమ కార్యాచరణకు సిద్ధం

మీడియా సమావేశంలో మంత్రులు వెల్లడి

ఇందులో ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని మంత్రులు నిరంజన్ రెడ్డి, గంగుల కమలాకర్,వేముల ప్రశాంతరెడ్డి,పువ్వాడ అజయ్ కుమార్‌లు ప్రకటించారు. పంటలు కొనాల్సిన బాధ్యత కేంద్రానిదేనని, కేంద్ర ప్రభుత్వం వడ్లు కొనేవరకు పోరాటం కొనసాగుతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం వీరు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. వడ్లు కొనాలని ఎన్నిసార్లు విన్నవించనా కేంద్రం పట్టించుకోవడంలేదన్నారు. బాయిల్డ్ రైస్ కొనబోమని, రా రైస్ మాత్రమే కొంటామని కేంద్రం చెబుతోందన్నారు. తెలంగాణలో పండిన యాసంగి వడ్లు రా రైస్ కి పనిరావని, బాయిల్ చేయకుంటే నూకలు అవుతాయని చెబితే కేంద్రం వినడంలేదన్నారు. కావాలంటే మీ ప్రజలకు అవే నూకలు అలవాటు చేయాలని తెలంగాణ - మిగతా 2లో

### పేదలను దోచుకుంటున్న
## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు
### విద్యుత్ ఛార్జీలు, పెట్రో ధరలకు నిరసనగా కాంగ్రెస్ పోరు

- 31నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనా కార్యక్రమాలు
- సిలిండర్‌లకు దండలేసి డప్పులు కొడుతూ నిరసలు
- మోడీ దిష్టిబొమ్మల దహనం చేపడతాం
- మీడియా సమావేశంలో పిసిసి చీఫ్ రేవంత్

హైదరాబాద్,మార్చి26: రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు కూడ బలుక్కొని పేదల్ని దోచుకుంటున్నా యని పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు. పెట్రోల, విద్యుత్ ఛార్జీల పెంపుతో ప్రజలపై మోయలేని భారంమోపారని - మిగతా 2లో


### వ్యవసాయ రంగంపై తేటతెల్లమైన
## కేంద్ర బీజేపీ ప్రభుత్వ డొల్లతనం

- స్పష్టం చేసిన పార్లమెంటరీ వ్యవసాయ స్టాండింగ్ కమిటీ
- బీజేపీ రాష్ట్ర నాయకులారా..! ఇప్పుడేం చెబుతారూ..!!
- రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్




హైదరాబాద్ మార్చ్ (ప్రజా మంటలు) :వ్యవసాయ రంగంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ డొల్లతనం తేటతెల్లం అయిందని, వ్యవసాయ రంగంపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ చాతకాని తనాన్ని పార్లమెంటరీ వ్యవసాయ స్టాండింగ్ కమిటీ ఎత్తిచూపిందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మన్ బోయినపల్లి వినోద్ కుమార్ అన్నారు. బీజేపీకి చెందిన సీనియర్ ఎంపీ గాడి గౌడర్ చైర్మన్ గా ఉన్న పార్లమెంటరీ వ్యవసాయ స్టాండింగ్ కమిటీ విడుదల చేసిన నివేదికలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఫల్యాలు బహిర్గతం అయ్యాయని, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న సమస్యలు, రైతుల స్థితిగతులను, కేంద్ర బీజేపీ ప్రభుత్వ నిర్లిప్త, నిరాసక్త వైఖరిని ధైర్యంగా వెల్లడించిన పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ చైర్మన్ గాడి గౌడర్ ను వినోద్ కుమార్ అభినందించారు. ఈ నివేదికను స్టాండింగ్ కమిటీ చైర్మన్ గురువారం పార్లమెంటుకు అందజేశారని అన్నారు. దేశంలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామన్న ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 2016 ఫిబ్రవరిలో ప్రకటించిన మాటలు నీటి మూటలు అయ్యాయని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ పేర్కొన్న విషయాన్ని గుర్తు చెస్తు, ప్రధాని మోడీ మాటలు - మిగతా 5లో

## ప్రజానాడి




### వరుసగా నాలుగోరోజూ
# పెట్రో బాదుడు



- మరో 89 పైసలు పెరిగిన పెట్రోల్
- ఉక్రెయిన్ యుద్ధంతోనే ఇంధన ధరల పెరుగుదల
- కేంద్రం పాత్ర ఏమీ లేదన్న మంత్రులు

న్యూఢిల్లీ,మార్చి26: దేశంలో పెట్రోల్ బాదుడు కొనసాగుతోంది. లీటర్ పెట్రోల్ పై శనివారం 89 పైసలు పెంచారు. డీజిల్ మీద 86 పైసలు పెంచారు. గత ఐదు రోజుల్లో నాలుగు సార్లు చమురు ధరలు పెరగడం గమనార్హం. నాల్రోజుల్లో పెట్రో ధరలు దాదాపు 3 రూపాయల 20 పైసలు పెరిగింది. ప్రస్తుతం హైదరాబాద్ లో లీటర్ పెట్రోల్ ధర రూ.111.80 పైసలకు చేరింది. డీజిల్ ధర రూ.98.10కి చేరింది. దేశ రాజధాని ఢిల్లీలో లీటర్ పెట్రోల్ ధర రూ.97.81గా, ముంబైలో రూ.112.51, కోల్‌కతాలో రూ.106.34, చెన్నైలో రూ.103.67, బెంగళూరులో రూ.103.11, జైపూర్‌లో రూ.109.73, - మిగతా 2లో



## రాజీనామా చేసే యోచనలో పాక్ ప్రధాని?

మొదటిపేజీ తరువాయి..

కాస్త ఊరట దక్కినట్లయింది. కాగా దేశంలో ఆర్థిక సంక్షోభానికి, ద్రవ్యోల్బణం పెరుగుదలకు ఇమ్రాన్‌ఖాన్ పాటిస్తున్న విధానాలే కారణమంటూ పాకిస్తాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్), పాకిస్తాన్ పీపుల్స్ పార్టీ (పీపీపీ)కి చెందిన సుమారు 100 మంది సభ్యులు ఈనెల8న ఇమ్రాన్‌కు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానం ప్రవేశ పెట్టిన సంగతి తెలిసిందే. బల ప్రదర్శనకు.. కాగా అవిశ్వాస తీర్మానానికి ముందే తన ప్రజా బలాన్ని ప్రదర్శించుకునే పనిలో పడ్డారు పాక్ ప్రధాని. ఇందుకు ఆదివారం (మార్చి27) ఇస్లామాబాద్ పరేడ్ మైదానంలో జరిగే భారీ బహిరంగ సభను వేదికగా ఎంచుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు ఇక్కడే తన ప్రధాని పదవికి ఇమ్రాన్ రాజీనామా చేసే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. శనివారం ఆ దేశ అంతర్గత వ్యవహారాల శాఖమంత్రి షేక్ రషీద్ చేసిన వ్యాఖ్యలు ఇందుకు బలాన్నిస్తున్నాయి. పాక్‌లో ప్రస్తుతమున్న రాజకీయ అనిశ్చితికి ముగింపు పలకాలంటే ముందస్తు ఎన్నికలు నిర్వహించడమొక్కటే ఆయుధమని ఆయన భావిస్తున్నారు. ఇందుకు తగ్గట్లే సమయానికి ముందే ఎన్నికలు నిర్వహించాలని ప్రధాని ఇమ్రాన్‌ఖాన్‌ను కోరినట్లు రషీద్ తెలిపారు. 2022-23 బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన వెంటనే ముందస్తు ఎన్నికలను ప్రకటించాలని రషీద్ ప్రధానికి సూచించినట్లు సమాచారం. కాగా పాక్‌లో తదుపరి సార్వత్రిక ఎన్నికలు 2023 చివరలో జరగాల్సి ఉంది.

## విద్యాయజ్ఞంలో భాగస్వాములు కావాలి

మొదటిపేజీ తరువాయి..

ఏడున్నరేండ్ల తెలంగాణ రాష్ట్రం ఇతర రాష్ట్రాలతో పోటీ పడుతోందన్నారు. తాను చెప్పేవన్నీ సొంత గణాంకాలు కాదు.. మోదీ గణాంకాలు అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణలో ఫార్మరంగానికి పెద్దపీట వేస్తున్నామని మంత్రికెటిఆర్ అన్నారు. ఫార్మా హబ్‌గా హైదరాబాద్ మారిందన్నారు. అనేక వసతులు కల్పించినట్లు వెల్లడించారు. లైఫ్‌సైన్సెస్ రంగంలో హైదరాబాద్‌ను అగ్రగామిగా నిలిపేందుకు మంత్రి కేటీఆర్ అమెరికాలో పావులు కదుపుతున్నారు. ఇందులో భాగంగా ప్రపంచంలోనే టాప్ ఫార్మా కంపెనీలైన ఫైజర్, జాన్సన్ అండ్ జాన్సన్ (జేఅండ్‌జే), జీఎస్‌కే అధిపతులతో శనివారం ఆయన సమావేశమయ్యారు. మొదట ఫైజర్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, చైర్మన్ డాక్టర్ ఆల్బర్ట్ బౌర్లా, కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్, చీఫ్ గ్లోబల్ సప్లై ఆఫీసర్ మైక్ మెక్‌డెర్మాట్‌తో చర్చలు జరిపారు. తెలంగాణలో లైఫ్ సైన్సెస్‌రంగం పురోగతిని వివరించారు.

అలాగే, ఇండియాలో హెల్త్‌కేర్, ఫార్మాస్యూటికల్ రంగానికి సంబంధించి ఫైజర్ కంపెనీ వ్యూహాలు, ప్రణాళికలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఫైజర్ కంపెనీ చీఫ్ సైంటిఫిక్ ఆఫీసర్ డాక్టర్ ఉవే స్కోన్‌బెక్‌తో కూడా సమావేశమయ్యారు. రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ రంగంలో హైదరాబాద్ ఎకోసిస్టంను తెలియజేసేందుకు మంత్రి కేటీఆర్, జాన్సన్ అండ్ జాన్సన్ కంపెనీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ మథాయ్ మామెన్‌తో సమావేశమయ్యారు. అనంతరం మరో అతిపెద్ద ఫార్మా కంపెనీ అయిన గ్లాక్సో స్మిత్÷-లకైన్ (జీఎస్‌కే) చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ ఆగం ఉపాధ్యాయ్‌తో సమావేశమయ్యారు. హైదరాబాద్‌లో టెక్నాలజీ, డిజిటల్ ఇన్నోవేషన్ సామర్థ్యాలను వివరించారు. మంత్రి వారితో లైఫ్ సైన్సెస్ రంగానికి సంబంధించిన తన విజన్‌ని పంచుకున్నారు. హైదరాబాద్‌లో లైఫ్ సైన్సెస్ ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించడంలో సహాయపడే సాధ్యమైన మార్గాలు, కార్యక్రమాలపై సూచనలను కోరారు. ఫిబ్రవరి 2023లో హైదరాబాద్‌లో జరగనున్న 20వ బయో ఏషియా కన్వెన్షన్‌లో పాల్గొనాల్సిందిగా వారిని ఆహ్వానించారు. కాగా, మంత్రి కేటీఆర్ ప్రజెంటేషన్‌తోపాటు ఇన్నోవేషన్‌పై దృష్టి సారించి లైఫ్ సైన్సెస్ రంగాన్ని ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఫార్మా కంపెనీల అధిపతులు మెచ్చుకున్నారు. ఈ సమావేశాల్లో మంత్రి కేటీఆర్‌తోపాటు పరిశ్రమలు, వాణిజ్య శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేష్ రంజన్, తెలంగాణ ప్రభుత్వ లైఫ్ సైన్సెస్ డైరెక్టర్ శ్రీ శక్తి ఎం. నాగప్పన్ పాల్గొన్నారు.

### ప్రధాని మోడీతో సమావేశం కోరిన
## చైనా విదేశాంగ మంత్రి

మొదటిపేజీ తరువాయి..

ఏర్పడిన ప్రతిష్టంభనను తొలగించేందుకు జరుగుతున్న చర్చల్లో పురోగతి కనిపించని నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది. ప్రధాని మోదీ శుక్రవారం ఉత్తర ప్రదేశ్‌లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మోదీ హాజరయ్యారు. వాంగ్ యీ న్యూఢిల్లీలో విదేశాంగ మంత్రి సుబ్రహ్మణ్యం జైశంకర్, జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దోవల్‌లతో చర్చలు జరిపారు. వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి నెలకొన్న సమస్యలపై జైశంకర్ చర్చించారు. 2020 ఏప్రిల్ నుంచి ఎల్ఏసీ వెంబడి అసాధారణ రీతిలో మోహరించిన దళాలను చైనా ఉపసంహరించే వరకు ఇరు దేశాల మధ్య పరిస్థితులు సాధారణ స్థితికి చేరబోవని స్పష్టం చేశారు. వాంగ్ మాట్లాడుతూ, ఇరు దేశాలు దీర్ఘకాలిక దృష్టితో వ్యవహరించాలన్నారు. సరిహద్దు వివాదానికి అతీతంగా సంబంధాలను సాధారణ స్థితికి తీసుకురావాలన్నారు. భారత దేశంతో సంబంధాలు సాధారణ స్థితికి రావాలని తాము కోరుకుంటున్నామన్నారు. అయితే జైశంకర్ స్పందిస్తూ, మొదట ఎల్ఏసీ వెంబడి ప్రతిష్టంభన పరిష్కారమవాలని స్పష్టం చేశారు. చైనాతో సుస్థిర సంబంధాలను కోరుకుంటున్నామన్నారు.

### వడ్ల కొనుగోళ్లపై కేంద్రం దిగిరాకుంటే
## తడాఖా చూపుతాం

మొదటిపేజీ తరువాయి..

ప్రజలను కేంద్రం అవమానిస్తోందన్నారు. తెలంగాణ అంటే ఎందుకంత చిన్నచూపు అని మంత్రి ప్రశ్నించారు. తెలంగాణ సమాజాన్ని అవమానించిన వాళ్ళు చరిత్ర పుటల్లో కలిసిపోయారనే విషయాన్ని గుర్తుపెట్టుకోవాలని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలను అవమానించిన వారు రాజకీయంగా జాడ లేంకుండా పోయారన్నారు. గతంలో రూపాయి కూడా ఇవ్వలేదన్న మాజీ సిఎం కిరణ్ కుమార్ రెడడ్ఇ ఏమయ్యాడో గుర్తు చేసుకోవాలన్నారు. కేంద్రం ఇంత ఘోరంగా అవమానిస్తుంటే కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఎందుకు



మాట్లాడటంలేదని ప్రశ్నించారు. కేంద్రంతో వడ్లు కొనిపిస్తామని చెప్పిన తెలంగాణ బీజేపీ నాయకులు ఇప్పుడు ఎందుకు స్పందిస్తలేరన్నారు. బీజేపీ నాయకులు తెలంగాణ మీద, కేసీఆర్ మీద విషం గక్కుతున్నారని ఆరోపించారు. రైతుల గురించి కేంద్రం ఏమాత్రం ఆలోచించడంలేదని, తెలంగాణ రైతులకు కేంద్రం క్షమాపణ చెప్పే రోజు దగ్గరలోనే ఉందన్నారు. కేంద్రానికి ముందు చూపులేదని, పాలన చేతకాకపోతే దిగిపోవాలన్నారు. కేంద్రం స్పందించకుంటే ఉగాది తర్వాత ఉద్యమం ఉధృతం చేస్తామని, అందుకు రైతులు సిద్ధంగా ఉండాలని కోరారు. అలాగే కెసిఆర్ రైతులకు రోణ కవచంగా ఉంటారని వారు ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. వడ్లు కొనాల్సిన బాధ్యతల నుంచి కేంద్రం తప్పించుకోవాలని చూడటం రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని కూడా నిరంజన్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ నూకలు తినాలన్న వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బియ్యం ఎగుమతులను పెంచుకునే ప్రయత్నాలను కేంద్రం చేయడం లేదని ఆక్షేపించారు. మంత్రి కిషన్ రెడ్డి కేంద్రంపై ఎందుకు ఒత్తిడి తేవడం లేదని ప్రశ్నించారు. ఉగాది తర్వాత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని, కేసీఆరే రైతులకు రక్షణ కవచం అని మంత్రి నిరంజన్ రెడ్డి స్పష్టం చేశారు. రైతుల ఉసురుపోసుకున్న సర్కార్లు నిలవలేక పోయానని తెలిపారు. కేసీఆర్, టీఆర్ఎస్ పార్టీ ఉన్నంత వరకు తెలంగాణ రైతులు భయపడాల్సిన అవసరం లేదని నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. తెలంగాణను అవమానించిన, అవహేళన చేసిన ఎందరో రాజకీయ భవిష్యత్ లేకుండా పోయారు. చరిత్రపుటల్లో కప్పివేయబడ్డారని మంత్రి గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడినప్పటి నుండి ఇప్పటి వరకు కేంద్రం నుంచి రాష్ట్రానికి ఎటువంటి సహకారం లేదన్నారు. దశాబ్దాల పెండింగ్ ప్రాజెక్టులను దశలవారీగా పూర్తి చేశామని తెలిపారు. గోదావరి, కృష్ణా జలాలతో రైతుల కాళ్లు కడుగుతున్నామని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ వ్యవసాయ రంగాన్ని గుర్తించి, ఈ రంగం మీద దృష్టి సారించారని తెలిపారు. దేశంలో పండించిన వ్యవసాయ పంటలను కొనే బాధ్యత కేంద్రానిదే అని నిరంజన్ రెడ్డి గుర్తు చేశారు. ఈ విషయాన్ని ఎన్నిసార్లు చెప్పినా లేకి మాటలు మాట్లాడుతున్నారు. హుందాతనం ప్రదర్శించట్లేదు. చచ్చేవరకు కేంద్ర మంత్రి పదవిలోనే ఉంటావా? అని కిషన్ రెడ్డి ఉద్దేశించి వ్యాఖ్యానించారు. తెలంగాణ రైతులకు అన్యాయం జరుగుతుందని నీ ఆత్మ చెప్పట్లేదా? తెలంగాణలో ఉన్న పరిస్థితుల నేపథ్యంలో వడ్లు తీసుకోవాలని కేంద్రానికి ఎందుకు చెప్పడం లేదు. మా వినతిపత్రాలను కనీసం చదవకుండా.. తెలంగాణపై విషం కక్కుతారు. యజమాని బానిసతో మాట్లాడినట్లు కేంద్రం వ్యవహారం ఉందన్నారు. యూపీఎ హయాంలో గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న నరేంద్రమోదీ.. ధాన్యం సేకరణ విషయంలో కేంద్రం సహకరించడం లేదని వ్యాఖ్యానించారని మంత్రి గుర్తు చేశారు. ఈ రోజు కేంద్రం మళ్లీ అదేవిధంగా వ్యవహరిస్తున్నదని మండిపడ్డారు. కాలానుగుణంగా కేంద్రం మారడం లేదు.. రైతుల సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేయడం లేదు. ఇథనాల్ తయారీ వైపు ఎందుకు దృష్టి సారించడం లేదు.. గతంలో మీరే దానికి జై కొట్టారని నిరంజన్ రెడ్డి తెలిపారు. తెలంగాణ ప్రజల కోసం మేం ఎన్ని అవమానాలైన భరిస్తాం.. కానీ సమయం వచ్చినప్పుడు తెలంగాణ బదులు తీర్చుకుంటుందని మంత్రి నిరంజన్ రెడ్డి తేల్చిచెప్పారు. కేంద్రం తీరు అత్యంత అవమానకరంగా ఉంది.. ఇంత పెద్ద భారతదేశంలో రాష్ట్రాలతో కేంద్రం అనుసరించే తీరు బాధాకరమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు ఏప్రిల్ 1 వరకు అన్ని గ్రామపంచాయతీలు, మండలాలు, జడ్పీలలో కేంద్రం వడ్లు కొనాలని తీర్మానాలు చేసి ప్రధానికి పంపుతామని మంత్రి తెలిపారు. కేంద్రం మార్గాలు వెతకాలి. కాలానుగుణంగా మార్పులు రావాలి. ఇథనాల్ ప్రొడక్షన్ 2025 నాటికి 20 శాతం పెంచుతామన్నారు. ఇప్పటి వరకూ 5శాతం దాటలేదు. గోదాములు ఖాళీ లేవంటున్న కేంద్రం... ఎందుకు ఖాళీ చేయడం లేదు.

ప్రజలకు బియ్యాన్ని పంచరెం దుకు?. కేంద్రం, రాష్ట్రం మధ్య సంబంధాలు లేవు. 28, 29న సార్వత్రిక సమ్మె చేస్తాం. ఉగాది తర్వాత ఉధృతమైన ఉద్యమం చేస్తాం. ఇప్పటికే కార్యాచరణ సిద్ధం అయింది.

ఇది దక్షిణ భారతదేశం మొత్తం పాకడం ఖాయం. తెలంగాణ రైతులకు బీజేపీ క్షమాపణ చెప్పే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని' మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. సీఎం కేసీఆర్ సూచన మేరకు పీయూష్ గోయల్‌ను కలిస్తే.. ఐదుసార్లు అవమానించినా భరించామని పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ అన్నారు. కిషన్ రెడ్డి తెలంగాణ బిడ్డ అయి ఉండి.. ఒక్కసారైనా తెలంగాణ ప్రయోజనాల కోసం మాట్లాడారా? అని ప్రశ్నించారు. 'కేంద్రం కావాలనే తెలంగాణపై తప్పుడు ప్రచారం చేస్తోంది. మెడమీద కత్తి పెడితే రైతుల ప్రయోజనాల కోసం.. బాయిల్డ్ రైస్ ఇవ్వమని రాసిచ్చాం. కేంద్రానికి ధాన్యం తీసుకెళ్లాలని 16సార్లు లెటర్లు రాశాం. నెలకు 10లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కేంద్రానికి పంపగలం.. తీసుకెళ్లమంటే మా దగ్గర ర్యాకులు లేవని వాళ్లే అన్నారు. పైగా సమయానికి సప్లై చేయడం లేదని అభాండాలు వేస్తున్నారు. మేం చేసిన ప్రయత్నాలన్నీ కిషన్ రెడ్డికి తెలిసేలా లెటర్లు పంపిస్తాం. వాటిని చూసి అయినా రైతులను ఆదుకోవడానికి ప్రయత్నించాలని కోరుతున్నాం' అని మంత్రి గంగుల అన్నారు. ఉగాది తర్వాత ఉగ్ర తెలంగాణను చూస్తారని మంత్రి పువ్వాడ అజయ్ అన్నారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ... ఏప్రిల్ రెండు వరకు కేంద్రం స్పందన కోసం చూస్తామని... ఆ తర్వాత ఉగ్ర రూపాన్ని కేంద్రానికి చూపిస్తామని తెలిపారు. రైతులతో పెట్టుకుంటే పొట్టు అవుతారని హెచ్చరించారు. తెలంగాణ ప్రజలు ఉడుకుతున్నా రన్నారు. ఆ ఉడుకు ఏంటో ఉగాది తర్వాత చూస్తారని మంత్రి పువ్వాడ వ్యాఖ్యానించారు.

### పేదలను దోచుకుంటున్న
## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

మొదటిపేజీ తరువాయి..

మండిపడ్డారు. శనివారం గాంధీభవన్‌లో ఆయనమీడియాతో మాట్లాడుతూ..రెండు ప్రభుత్వాలపై కాంగ్రెస్ పోరాడుతుందన్నారు. విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన కార్యక్రమాలు చేపడుతు న్నామన్నారు. సిలిండర్లకు దండలేసి, డప్పులు కొడుతూ, బైక్ ర్యాలీ, కేసీఆర్ , మోడీ దిష్టి బొమ్మల దగ్ధం లాంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ నిరసన కార్యక్రమాల్లో మొత్తం కాంగ్రెస్ లీడర్లు పాల్గొంటారని అన్నారు. ఇందుకు కాంగ్రెస్ కార్యకర్తలు, ముఖ్య నాయకులు ముందుకు రావాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. గ్యాస్, పెట్రోల్, విద్యుత్ ధరల పెరుగుదలపై కాంగ్రెస్ పోరాటం చేస్తుందన్నారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 7 వరకు ద్రవ్యోల్బణం ఇంధన ధరల పెంపుకు వ్యతిరేకంగా నిరసనలు, బైక్ ర్యాలీ నిర్వహిస్తామని తెలిపారు. డిష్టి బొమ్మల దగ్ధం అనంతరం కలెక్టర్ల ఆఫీసులను ముట్టడిస్తామన్నారు. కరోనాతో కోట్లాదిమంది ఉపాధి కోల్పోయారని.. ఇటువంటి క్లిష్ట సమయంలో ధరలు పెంచడంతో ప్రజలను మరింత కష్టపెడుతున్నారన్నారు. ఏప్రిల్ -1 నుంచి విద్యుత్ చార్జీలు పెంచడంతో రూ. 5 వేల 596 కోట్లు పేదల నుంచి గుంజుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం చూస్తుందన్నారు. సర్ చార్జీల పేరుతో ఇంకో 6 వేల కోట్లు లాక్కుంటుదన్న రేవంత్.. ప్రజలపై భారీగా బారం మోపుతుందన్నారు. దళిత కాలనీలకు ఉచిత కరెంటు ఇస్తామని హామీ ఇచ్చిన సర్కార్.. ఇప్పుడు ఫ్రీ కరెంట్ కాదు కదా..



పెంచుకుంటూ పోతుందని తెలిపారు.

దేశ జీడీపీ పెరిగిందని గొప్పలు చెప్పే కేంద్రం.. జీడీపీకి రేవంత్ రెడ్డి కొత్త నిర్వచనం చెప్పారు. జి-గ్యాస్, డి-డీజిల్, పి- పెంట్రోల్ అన్నారు. ఈ మూడింటి ధరలు పెరగడమేనా జీడీపీ అని ప్రశ్నించారు. ఈ దోపిడిని అరికట్టేందుకే ఏఐసీసీ ఆదేశాలతో 31న నిరసన కార్యక్రమాలు చేపడుతామని.. ఉగాది రోజున గ్యాప్ ఇచ్చి, ఏప్రిల్ 7 వరకు కొనసాగుతాయన్నారు. ఈ నిరసన కార్యక్రమాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కేసీఆర్, మోడీ దోపిడీలను నిలదీయాలన్నారు. కరోనాతో కూలీలు ఉపాధి కోల్పోయారు. పేదలకు సాయం అందించడం మానేసి జేబు దొంగల మాదిరిగా దోచుకుంటున్నారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. కేంద్ర ప్రభుత్వాలు..పెట్రో ధరలు విపరీతంగా పెంచుతుంది. రాష్ట్రంలో విద్యుత్ ఛార్జీలు పెంచారు. ఒకరి తప్పు..ఇంకొకరు కప్పి పుచ్చుకోవడం కోసం ప్రయత్నం చేస్తున్నాయి. విద్యుత్ చార్జీలు పెంచడంతో 5 వేల కోట్లు.. సర్ చార్జి పేరుతో మరో అరు వేల కోట్లు దోచుకుంటున్నదన్నారు. ఈఆర్సీ ముందు నా వాదన వినిపించినాపెడ చెవిన పెట్టింది. విద్యుత్ సంస్థలు ఆర్థికంగా దెబ్బతినడానికి ప్రభుత్వ విధానమే కారణం. సంక్షేమ పథకాలు ఇస్తున్నాం అంటూనే విద్యుత్ సంస్థలకు చెల్లించాల్సిన బిల్లులు ఇవ్వక పోవడంతో 12,500 కోట్లు బకాయి పడ్డాయన్నారు. ప్రభుత్వ పెద్దలు కొందరు బిల్లులు ఎగవేతతో 6 వేల కోట్లు నష్టం వచ్చిందన్నారు. ప్రభుత్వం సబ్సిడీలు చెల్లిస్తే విద్యుత్ సంస్థలు లాభాల్లో ఉంటాయి. కానీ ప్రజలకు ఉచితం ఇస్తున్నాం అంటూనే మరో వైపు ప్రజల నుండి ముక్కు పిండి విద్యుత్ ఛార్జీలు పెంచి వసూలు చేస్తుంది. ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో పెట్రో .డీజిల్ ధరలు పెరగలేదు. కానీ ఎన్నికలు అయిపోగానే? గ్యాస్..డీజిల్ ధరలు పెంచింది. జీడీపీ పెంచుతాం అని మోడీ సర్కారు గ్యాస్, డీజిల్, పెట్రోల్ ధరలు పెంచింది. కేసీఆర్ విద్యుత్.. మోడీ గ్యాస్ ధరలు పోటా పోటీగా పెంచుతున్నారు. ఇద్దరు కలిసి దోపిడీ చేస్తూ? ఇద్దరూ ధర్నాలు చేస్తున్నారు. ప్రజలను దోచుకుంటున్న ఇద్దరూ? నాటకాలు ఆడుతున్నారు. బీజేపీ,టీఆర్ఎస్ సమన్వయంతో దోపిడీ జరుగుతోందన్నారు. మార్చి 31 న సిలిండర్లకు దండలు వేసి .. డప్పు చాటింపు వేస్తాం అన్నారు. విద్యుత్ చార్జీల పెంపు నిరసిస్తూ మండల కేంద్రంలో ఏఈ, డీఈ కార్యాలయాల ముందు ఆందోళనలు నిర్వహిస్తాం అన్నారు.

## ధాన్యం కొనుగోళ్లపై కేంద్రాన్ని నిలదీయండి

నిజామాబాద్,మార్చి26: తెలంగాణ ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శమని ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు విమర్శించడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ధాన్యం కొనుగోళ్లపై కేంద్రాన్ని నిలదీయాలని బిజెపి నేతలకు సూచించారు. బిజెపి ప్రధాని నివాసం ముందు ధర్నా చేయాలన్నారు. ఈ రెండు పార్టీల దుష్ప్రచారాలను ప్రజలు తిరస్కరించాని అన్నారు. పక్క రాష్ట్రాల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అధికారంలో ఉన్నాయి కదా.. ఆ రాష్ట్రాల్లో సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకోవాలని నాయకులకు జీవన్ రెడ్డి సవాల్ విసిరారు. ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు ప్రభుత్వం కొత్త పంచాయతీలను ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి గ్రామానికి స్వయం పాలన అందించడంతో పాటు గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం పేదింటి యువతులకు పెళ్లికానుకగా రూ.100116 అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు. ఏడాదికి రెండు పంటలకు పెట్టుబడి కోసం రైతులకు ఎకరాకు రూ.4వేల చొప్పున చెక్కులను అందించడమే కాకుండా రైతులకు పంటకు అవసరమైన ఎరువులను, విత్తనాలను అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకుంటోందన్నారు. ఇవే కాకుండా మిషన్ భగీరథ, కాకతీయ పథకాలతో ప్రతి పొలానికి సాగునీరు అందించేందుకు కృషిచేస్తోందన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందజేసేందుకు గురుకులాలను ఏర్పాటు చేసిందన్నారు.

## రాజీవ్ స్వగృహలో సమస్యలు పరిష్కరిస్తాం

### బండ్లగూడలో ప్లాట్లను పరిశీలించిన సీఎస్

హైదరాబాద్,మార్చి26: బండ్లగూడ, పోచారం స్వగృహ ప్లాట్ల సముదాయంలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక విభాగం ఏర్పాటు చేస్తామని సిఎస్ సోమేశ్కుమార్ అన్నారు. షాపింగ్ కాంప్లెక్స్, ఎస్‌టీపీ, క్లబ్ నిర్మాణానికి చర్యలు చేపడుతామని, పెండింగ్ సమస్యలపై వెంటనే పనులు



ప్రారంభిస్తామన్నారు. నాగోల్ బండ్లగూడలోని రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్‌కుమార్ పరిశీలించారు. స్పెషల్ సీఎస్‌లు అర్వింద్ కుమార్, సునీల్ శర్మ, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేశ్ కుమార్, మున్సిపల్ శాఖ డైరెక్టర్లు సత్యనారాయణ, ఎక్సైజ్ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, మేడ్చల్ కలెక్టర్ హరీశ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే స్వగృహ ప్లాట్లలో నివాసం ఉన్న వారితోనూ సీఎస్ మాట్లాడారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ..రాజీవ్ స్వగృహ అపార్ట్‌మెంట్లలో పూర్తి సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. సమస్యల పరిశీలనకై సీఎస్ స్థాయిలో తాను స్వయంగా వచ్చానని, రాష్ట్రంలో ఎంఎ÷-లాయ్ ఫ్రెండ్లీ ప్రభుత్వం ఉన్నందున సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు ఉద్యోగస్తులకు, అన్ని వర్గాలకు ఎ÷-లాట్ల కేటాయింపులో ప్రాధాన్యం ఇస్తామన్నారు. మొదట దరఖాస్తు చేసిన వారికి ప్రాధాన్యం ఇస్తామని చెప్పారు.

## యాదాద్రిలో మంత్రి పర్యటన

### కుంభసంప్రోక్షణపై సమీక్ష

యాదాద్రి,మార్చి26: రాష్ట్ర మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి శనివారం యాదాద్రిలో పర్యటించారు. ఈ సందర్భంగా యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 28న యాదాద్రిలో మహాకుంభ సంప్రోక్షణ నిర్వహించనున్నారు. ఆ కార్యక్రమ ఏర్పాట్లు,



నిర్వహణపై మంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. అలాగే సిఎం కెసిఆర్ కూడా రానున్నందన కార్యక్రమాలపై ఆరా తీసారు. ఈ సమీక్షలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, సీపీ మహేశ్ భగవత్, కలెక్టర్ పమేలా సత్పతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ ప్రజలు నూకలు తినండి.. అంటూ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ తెలంగాణ ప్రజలను అవమానిస్తూ చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ యాదగిరిగుట్టలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ దిష్టిబొమ్మను టీఆర్ఎస్ శ్రేణులు దగ్ధం చేశారు. సమీక్ష తర్వాత ఈ నిరసనలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత, టీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



## అలరించిన ఫుడ్ ఫెస్టివల్

### ఉత్సాహంగా పాల్గొన్న స్టూడెంట్స్

**సికింద్రాబాద్, మార్చి 26 ( ప్రజామంటలు) :** చిన్నారి స్టూడెంట్స్ ఇంటివద్ద వండుకొని తీసుకొచ్చిన పలు రకాల ఆహార పదార్థాలను స్కూల్ లో ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ లో ప్రదర్శించి, అందరి చేతా ఔరా ..అనిపించారు. భోలక్ పూర్ లోని కృష్ణవేణి పాఠశాలలో శనివారం ఏర్పాటు చేసిన ఫుడ్ ఫెస్టివల్ లో విద్యార్థులు తమ తల్లిదండ్రుల సాయంతో ఇంటి వద్ద వండిన వంటకాలను ఈసందర్భంగా ప్రదర్శించారు. పిల్లలకు చదువుతో పాటు ఆహారం విలువ, వంటలకు ఉన్న ప్రాధాన్యత, అన్నం పరబ్రహ్మ స్వరూపం అనే భావన వారిలో కలిగించడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటుచేసినట్లు స్కూల్ డైరెక్టర్ డా.మంచాల శ్రీనివాసులు తెలిపారు. కార్యక్రమంలో స్టూడెంట్స్, వారి ప్యారెంట్స్, సందర్శకులు, బోధన సిబ్బంది పాల్గొన్నారు.

## మారథాన్ రన్నింగ్ విజయవంతం చేయాలి

**భీమదేవరపల్లి మార్చ్ 26 (ప్రజామంటలు):** మార్చి 27 వ, తేదీన జరగనున్న హాఫ్ మారథాన్ 5 కి.మీ,10 కిమీ, 21 కిమీ రన్నింగ్ కార్యక్రమాన్ని హుస్నాబాద్ నియోజకవర్గ శాసన సభ్యులు వోడితల సతీష్ కుమార్ ప్రారంభించనున్నారు.



రన్నింగ్‌లో పాల్గొనే వారందరికీ కన్వీనర్ కుమార్ రాజు టీ షర్ట్‌లు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఈ కార్యక్రమం నియోజకవర్గ ప్రజలకు ఎంతో ఉత్సాహపరుస్తుందని అన్నారు. ముఖ్యంగా యువకులు ముందుకొచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కండే సుధాకర్, రమేష్, చక్రపాణి, గిన్నారం సురేష్ మరియు టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## రంజాన్ ఏర్పాట్లపై మజీద్ మెంబర్లతో మంత్రి రివ్యూ

**సికింద్రాబాద్, మార్చి 26 ( ప్రజామంటలు ) :** రంజాన్ పర్వదినం సందర్భంగా సనత్ నగర్ నియోజకవర్గంలోని మజీద్ కమిటీ మెంబర్లతో రాష్ట్ర మంత్రి తలసాని శ్రీనివాస యాదవ్ రివ్యూ సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు బన్సీలాల్ పేట టీ



ఆర్ ఎస్ మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ షేక్ జావిద్ తెలిపారు. ఈనెల 28న 10 గంటలకు మాసబ్ టాంక్ లోని వెటర్నరీ డైరెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో మంత్రి ఈమేరకు పవిత్ర రంజాన్ నెలలో మజీద్ ల వద్ద చేయాల్సిన ఏర్పాట్ల గురించి చర్చిస్తారని తెలిపారు. నియోజకవర్గంలోని మజీద్ కమిటీ మెంబర్స్ అంతా సమావేశానికి హాజరుకావాలని షేక్ జావిద్ కోరారు. శనివారం జరిగిన కార్యక్రమంలో మజీద్ కమిటీ మెంబర్స్ కు మంత్రి పంపిన ఆహ్వాన లేఖలను అందచేశారు. కార్యక్రమంలో మైనార్టీ సెల్ ప్రెసిడెంట్ షేక్ జావిద్, మైనార్టీ నాయకులు రుక్మోద్దీన్, ఎండీ అబ్బాస్, అన్వర్ పాషా, షేక్ హస్సన్, ఎండీ అజామ్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైకుంఠ ధామంలో సిసి రోడ్డు పనుల ప్రారంభం

తిమ్మాపూర్ మార్చి 26(ప్రజామంటలు): కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో నీ వైకుంఠ ధామం లో సిసి రోడ్డు పనులను స్థానిక సర్పంచ్ దుండ్ర నీలమ్మ రాజయ్యతో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి



దేవేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తక్కి టీ శ్రీనివాసరెడ్డి, నగునూరి బాపు, వడ్ల కొండ అనిల్, కళ్యాణం సత్యనారాయణ, నాయకులు రామంచ రామ్ రెడ్డి, వేల్పుల మల్లయ్య యాదవ్, మదన వీరయ్య,నగునూరి రాజు, వేల్పుల అనిల్, ఇతర నాయకులు పాల్గొన్నారు

## తిమ్మాపూర్ మండల సమావేశం

**తిమ్మాపూర్ మార్చి26 (ప్రజామంటలు):** తిమ్మాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన స్పెషల్ జనరల్ బాడీ మీటింగ్ లో బీపీడీపీ (బ్లాక్ పంచాయతీ డెవలప్మెంట్ ప్లాన్) 2022- 2023 అభివృద్ధి పనుల గురించి, మరియు ప్రత్యేక సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించిన తిమ్మాపూర్ మండల ఎంపిపి కేతిరెడ్డి వనిత దేవేందర్ రెడ్డి.




## మెగా జాబ్ మేళాలో 50 మంది ఎన్ ఎస్వి విద్యార్థులు ఎంపిక

**జగిత్యాల మార్చ్ 26(ప్రజా మంటలు):** ఎన్ ఎస్ వి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో ఫైనలియర్ చదువుతున్న విద్యార్థులు హనుమకొండ పోలీస్ కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నిర్వహించిన మెగా జాబ్ మేళా లో 50కి పైగా బహుళజాతీయ సాఫ్ట్వేర్ రంగ సంస్థలు పాల్గొని నిర్వహించిన ఇంటర్వ్యూలలో ఎన్ ఎస్ వి విద్యార్థులు




డి.ప్రత్యూష బి ఎస్సి మాస్టక్స్ ఎన్ ఎస్ వి కో ఎడ్యుకేషన్ అండ్ డి.ప్రజ్ఞ బి ఎస్సి ఎంపీసీ ఎస్ ఉమెన్స్ విద్యార్థులు ఇంటర్వ్యూ లో పాల్గొని అపోలో కంపెనీ , హెచ్డీఫ్సీ కంపెనీ ,సాఫ్ట్వేర్ సొల్యూషన్స్, వెన్సార్ట్ సాఫ్ట్వేర్ గ్రిడ్, కనెక్ట్ సొల్యూషన్స్ ,రిలయన్స్ కంపెనీలకు సెలెక్ట్ కావడం జరిగింది వీరికి సంవత్సరానికి మూడు లక్షల 50 వేల ప్యాకేజీతో ఈరోజు కమిషనర్ డాక్టర్ తరుణ్ జోషి చేతుల మీదుగా ఐదు కంపెనీలకు ఎంపికైన జాయినింగ్ లెటర్ ని అందుకున్నారు. ఈ మెగా జాబ్ మేళా లో బీటెక్ ఎంటెక్ మరియు గ్రాడ్యుయేట్ స్టూడెంట్ పాల్గొనగా ఎన్ ఎస్వి వి ద్యార్థులు ఎక్కువ కంపెనీలలో ఉద్యోగాలు సాధించినందుకు డాక్టర్ తరుణ్ జోషి ఎన్ ఎస్ వి విద్యా సంస్థలకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

గత కొన్ని రోజులుగా ఎన్ఎస్ వి డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న అర్థమెటిక్ రీజనింగ్ క్లాసులకు రావడం ద్వారా ఒకేసారి ఎక్కువ కంపెనీలకు ఎంపిక కావడం జరిగిందని ఉద్యోగాలు సాధించిన విద్యార్థులు వారి ఆనందాన్ని తెలియజేస్తూ డిగ్రీ పూర్తికాకుండానే ఉద్యోగానికి ఎంపిక కావడం అందులో ఒక కంపెనీ కాకుండా 5 కంపెనీల లో ఎంపిక కావడం ఎంతో గర్వకారణంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గోపి మునిందర్ రెడ్డి మాట్లాడుతూ స్వర్గీయ నవీన్ రెడ్డి ఆలోచనలను అనుసరిస్తూ వారి స్ఫూర్తితో కేవలం డిగ్రీ విద్యనే కాకుండా వారి ఉద్యోగ సాధనకు కావలసిన వివిధ రకాల నైపుణ్య శిక్షణ తరగతులు నిర్వహించడం ద్వారానే శనివారం జగిత్యాల జిల్లా గర్వపడే విధంగా డిగ్రీ విద్యార్థులకు కార్పొరేట్ ఉద్యోగాలు సాధించడం సాధ్యమవుతుందని ఈ సందర్భంగా సాధించిన విద్యార్థులను మరియు అందుకు ప్రోత్సహించిన బృందం,వారి తల్లిదండ్రులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

ఇట్టి కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కడారి మోహన్ రెడ్డి , సుగుణ నవీన్ రెడ్డి, చిటికెల శ్రీని వాసరెడ్డి, గుండా శ్రీనివాస్ శంకరయ్య, మరియు అధ్యాపక బృందం ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు.

## బొమ్మగాని ధర్మబిక్షం అశాయాల బాటలో నడుద్దాం.

**11 వ, వర్థంతి సందర్భంగా ధర్మభిక్షం చిత్ర పటానికి పులమాల వేసి నివాళులు.**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి.**

**హుస్నాబాద్ మార్చ్ 26 (ప్రజామంటలు):** తెలంగాణ సాయుధ పోరాట యోధులు నల్లగొండ మాజీ ఎంపీ బొమ్మ గాని ధర్మబిక్షం 11వ, వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ పట్టణంలోని అనభేరి, సింగిరెడ్డి, అమరుల భవన్ లో శనివారం ఏర్పాటు చేసిన బొమ్మగాని ధర్మబిక్షం చిత్ర



పటానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పులమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ, ఆనాటి తెలంగాణ సాయుధ పోరాట యోధులు ధర్మబిక్షం అశా యాల బాటలో నేటి యువత ప్రజా ఉద్యమాలవైపు పయనించాలని అవినీతి, అన్యాయం, ఎక్కడా జరిగిన నిలదీసి అడిగి పేదలకు న్యాయం జరిగేంతవరకు పోరాటలు చేయాలనీ చాడ వెంకటరెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు హుస్నాబాద్ మాజీ వైస్ ఎంపిపి గడిపె మల్లేశ్, జాగీర్ సత్యనారాయణ, కొహెడ కొమురయ్య, కనుకుట్ల శంకర్, అయిలేని సంజీవరెడ్డి, పోదిల కుమారస్వామి, ఎగ్గోజు సుదర్శన్ చారి, మన్నే కుమార్, పొదిల కనకస్వామి, పిన్న రమేష్, ఆది రంగారెడ్డి, యాద పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 5 కళాశ్రీ ఉగాది పురస్కారాలు...

**జగిత్యాల మార్చ్ 26(ప్రజా మంటలు):** కళాశ్రీ ఆర్ట్స్ థియేటర్ అధినేత గుండేటి రాజు ఆధ్వర్యంలో నిర్వహించే కళాశ్రీ ఉగాది పురస్కారాల పాస్టర్ ను శనివారంరోజున జగిత్యాల కు చెందిన ప్రముఖ ఆర్తో వైద్య నిపుణులు డాక్టర్



ఫణీంద్ర,సిటికేబుల్ అధినేత టి.వి. సూర్యం అవిష్కరించారు. ఏప్రిల్ 5 మంగళవారం రోజున రాత్రి 7 గంటలకు స్థానిక దేవిశ్రీ గార్డెన్స్ యందు తెలంగాణ స్థాయిలో వివిధ రంగములో సేవలందించిన 11మంది ప్రముఖులకు ఉగాది పురస్కారాల వివరాలను ఈ సందర్భంగా ప్రకటించారు. ఉమ్మడి రాష్ట్రానికి చెందిన కవయిత్రి ఉండవల్లి సుజాతామూర్తి విశాఖ పట్నం, గోదావరిఖనికి చెందిన కవయిత్రి దార స్నేహాలత, మెటపల్లికి చెందిన గాయకురాలు వినీల శివపురం, జగిత్యాల కు చెందిన యూ ట్యూబ్ స్టార్ తాటిపాముల అభిత, మంథని చెందిన సామాజిక సేవకురాలు గుండ ఉమామహేశ్వరి, కరీంనగర్ చెందిన సామాజిక సేవకులు నగునూరి రాజేందర్, జగిత్యాలకు చెందిన ఉత్తమ ఉపాధ్యాయులు జూపాక సుదర్శన్, కరీంనగర్ కు చెందిన గాయకులు గోగుల్ ప్రసాద్, గోదావరిఖని కి చెందిన దయానంద గాంధీ, యూట్యూబ్ స్టార్ తిప్పర్తి ప్రభు, రాయికల్ చెందిన సామాజిక సేవకుడు మున్నా ఉన్నారు. కార్యక్రమంలో యూట్యూబ్ స్టార్స్ సుమన్ గౌడ్, రవళి చే హాస్య వల్లరి, ప్రముఖ జానపద గాయకులు, యూట్యూబ్ ఫేం మల్లిక్ తేజ, మామిడి మౌనిక, ఎములవాడ మహిపాల్ చే జానపద సంగీత విభావరి కలదని అధిక సంఖ్యలో కళాభిమానులు పాల్గొని కార్యక్రమం విజయ వంతం చేయగలరని కళాశ్రీ గుండేటి రాజు తెలిపారు.

## బీజేపీ టీఆరెస్ పాలనలో పేద ప్రజలకు ఒరిగిందేమి లేదు

**బీజేపీ పాలనలో పెట్రోలు, డీజిల్, గ్యాస్ మంటలు**

**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి**

**భీమదేవరపల్లి మార్చ్ 26 (ప్రజామంటలు):** దేశంలో బీజేపీ పాలన 8 సం.లు దాటినప్పటికి మతతత్వ విధానాలు, రాజ్యాంగ ఉల్లంఘనలు, తప్ప పేదలకు ఒరిగిందేమీ లేదని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్ రెడ్డి విమర్శించారు. వివరాల్లోకి వెళితే హన్మకొండ జిల్లా, భీమదేవరపల్లి




మండలం, మాజీ ప్రధాని పీవీ స్వగ్రామమైన వంగరలో సీపీఐ మండల మహాసభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా వెంకట్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే లక్ష్యంగా సిపిఐ పనిచేస్తుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల మీద పన్నుల భారం వేస్తూ నేడు ప్రజలను పట్టి పీడిస్తున్నాయని అన్నారు. ఈ రోజు కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు విపరీతంగా పెంచి పేద ప్రజలపై పెనుభారం మోపిందని విమర్శించారు. కేంద్ర ఆహార శాఖ మంత్రి తెలంగాణ ప్రజలు ఏం తినాలో నిర్దేశించే స్థాయికి చేరడాన్ని సీపీఐ తీవ్రంగా ఖండిస్తోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్, ఆర్టీసీ చార్జీలు పెంచి ప్రజలపై పెనుభారం మోపిందని ఎద్దేవా చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ ప్రజలపై పడి దోచు కుంటు న్నాయని, వెంటనే ఈ ఆగడాలను అరికట్టాలని చాడ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ తీరు ముందు నుయ్యి, వెనుక గొయ్యిలా తయారైన పరిస్థితిలా ఉందన్నారు. తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు.



రానున్న ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఉద్యోగాల ఆశ కలిగించడం సరికాదని అన్నారు. దళితబంధు పేరుతో దగా చేశాడని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయాలు




పక్కకు పెట్టి, రైతుల నుంచి వడ్లు కొనుగోలు చేయాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గంలో మెట్ట ప్రాంతమైన భీమదేవరపల్లి , ఎల్కతుర్తి తదితర మండలాలకు గౌరవెల్లి ప్రాజెక్టు పూర్తి చేసి నీళ్లు అందించాలన్నారు. హుస్నాబాద్ నియోజకవర్గ పరిధిలో సీపీఐ బలోపేతానికి గ్రామ, మండల, జిల్లా, పట్టణ మహాసభలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో హన్మ కొండ జిల్లా కార్యదర్శి మేకల రవి, జిల్లా సహాయ కార్యదర్శి కర్రె భిక్షపతి, ఎన్ఎఫ్ఎస్ఐడబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నేదునూరి జ్యోతి, జిల్లా కార్యవర్గ సభ్యులు ఉట్కూరీ రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కర్రె లక్ష్మణ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొంగల రాంచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**భీమదేవరపల్లి మండల కమిటీ నియామకం**

అనంతరం భీమదేవరపల్లి మండల కమిటీని చాడ సమక్షంలో ప్రకటించారు. మండల కార్యదర్శిగా ఆదరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి గొర్రె బాబు, కుమారస్వామి, మంచాల రమాదేవి, మంచాల తిరుపతి, మార్పు సంజీవరెడ్డి, కూన యాదగిరి, రామారపు వెంకట్రాజం, పప్పు రాజమౌళి, కొదురుపాక శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు.



సారంగాపూర్ మండల పెంబట్ల, కొనాపూర్,పోచంపెట్ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్దిదారుల ఇంటింటికీ వెళ్లి స్వయంగా అందజేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

## కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్

**సారంగాపూర్ మార్చ్26(ప్రజా మంటలు):** సారంగాపూర్ మండలానికి చెందిన 24 మంది ఆడపడుచులకు కళ్యాణ లక్ష్మి పథకం ద్వారా మంజూరైన 24 లక్షల 2 వేల



విలువగల చెక్కులను సారంగాపూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో లబ్ధిదారులకు చెక్కుల తో పాటు చీరను జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అందజేసారు.

## స్కాలర్ షిప్‌ల విడుదల కోరుతూ ఎ బివిపి ధర్నా

జగిత్యాల మార్చ్ 26(ప్రజా మంటలు) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక కలెక్టర్ కు వినతి ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కన్వీనర్ రాపాక సాయి మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న 2200ఫీజ్ రియాంబర్స్మెంట్, స్కాలర్షిప్ వెంటనే విడుదల చేయాలనీ డిమాండ్



చేసారు. అదే విధంగా పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు 1500నుండి 3000 వరకు పెంచాలని,ఎ స్సీ , ఎస్ టీ హాస్టల్స్ కు పక్క భవనాలు నిర్మించాలని, విద్యార్థులు హాస్టల్స్ లో చదువుకునే వాతావరణం కల్పిస్తూ ఈ లైబ్రరీలను ఏర్పాటు చేయాలన్నారు. పై విషయాలపైన వెంటనే చొరవ తీసుకోకపోతే రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చెప్పట్టామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో నగర కార్యదర్శి అల్లాకొండ వినయ్, జిల్లా హాస్టల్స్ కన్వీనర్ పాదం మహేందర్, జిల్లా ఎస్ ఎఫ్ డి క న్వీనర్ అరికెలా చందు, జిల్లా వానవాసి కన్వీనర్ అడిగేమ్ కార్తీక్, జోనల్ ఇంచార్జ్ నందు, శివమణి, మహేష్, ధర్మతేజ, మహేష్, కళ్యాణ్, అక్షయ్, రాహుల్ తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పన్నుల భారం తగ్గించాలి

### – ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి

**జగిత్యాల మార్చ్ 26(ప్రజా మంటలు):** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడు దొంగలాట ఆపి ప్రజలపై మోపిన పన్నుల భారాన్ని తగ్గించాలని ఎమ్మెల్సీ టి. జీవన్‌రెడ్డి డిమాండు చేశారు. 2014లో పెట్రోలుపై 14 శాతం పన్ను ఉంటే.. 35శాతం పెంచారని.. డిజిల్‌పై 12.50 శాతం ఉన్న పన్నును 27 శాతానికి పెంచారని అన్నారు. 400 ఉన్న సిలిండర్ ధర వెయ్యి రూపాయలకు పెంచి ప్రజలపై పన్నుల భారాన్ని మోపీ తోడు దొంగళ్లా భాజపా, తెరాస ధర్నాలు చేస్తున్నారని ప్రజలు



గమనిస్తున్నారని మండిపడ్డారు..ఈ సమావేశం లో జిల్లా అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగ భూషణం, బండ శంకర్ తదితరులు

## వృద్ధ మహిళ అదృశ్యం



**సైదాపూర్ మార్చి 26 (ప్రజామంటలు):** మండలంలోని ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన దోనికేన కనుకవ్వ శుక్రవారం ఉదయం నుండి కనిపించడం లేదని, వారి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. ఎవరికయినా కనిపించి నచో వెంటనే ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తన ఆచూకీని తెలియ పరుచగలరని కోరారు. .9000195874 85006 00923. 910003923 అనంతరం పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు తెలియజేశారు.

## రోడ్లపై తిరిగే యువకులకు పోలీసుల కౌన్సిలింగ్

**జగిత్యాల మార్చ్ 26(ప్రజా మంటలు) :** రాత్రి 10 గంటల తర్వాత మద్యం సేవించి రోడ్డుపైన తిరుగుతున్న యువకులను జగిత్యాల పట్టణ పోలీసులు సుమారు 100 మందికి పైగా పోలీస్ స్టేషన్ కు తరలించి యువకులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఎవరైతే మద్యం సేవించారో వారికి ఫైన్లు వేశారు. మరోసారి మద్యం మత్తులో రోడ్డు పై తిరుగుతూ కనబడితే చట్టరీత్య చర్యలు తీసుకుంటామని జగిత్యాల టౌన్ సీఐ కిశోర్ తెలిపారు.



# పర్యావరణ పరిరక్షణ బాధ్యత ప్రజలదే !

దేశంలో ఎండలు ముదరుతున్నాయి. పట్టణాల్లో ఎండల తీవ్రత తీవ్రంగా ఉంటోంది. గ్రామాల్లోనూ ఎండలు మంటపుట్టిస్తున్నాయి. కోతుల బెడద కారణంగా గ్రామాల్లో ఇంటిముందున్న చెట్లను నరికి వేస్తున్నారు. చల్లదనం కోసం కూలర్లు, ఎసిలు వాడుతున్నారు. దీంతో విద్యుత్ వినియోగం పెరుగుతోంది. ఇదే సందర్భంలో కాలుష్యాన్ని కొని తెచ్చుకుంటున్నాం. మొక్కలు నాటడం,పర్యావరణాన్ని కాపాడుకోవడం అన్న విషయాలను పక్కన పెట్టాం. అందమైన ఇల్లు కట్టుకుంటున్న వారు సైతం నాలుగు మొక్కలు నాటాలన్న స్పృహ లేకుండా పోతున్నది. మొక్కలు నాటేందుకు కొందరు చేస్తున్న ప్రయత్నాలు ఫోటోలకు పోజులిచ్చే కార్యక్రమంగా మారింది. తమ ఇళ్లల్లోనే ఓ మొక్కను నాటి గ్రీన్ ఛాలెంజ్ అంటున్నారు. నిజానికి గ్రీన్ ఛాలెంజ్ అంటే గ్రామాల రూపురేఖలు మారాలి. కానీ అలా జరగడం లేదు. ప్రస్తుత పరిస్థితులు చూస్తుంటే ఇదంతా మనకుగా మనం చేసుకున్న పర్యావరణ విధ్వంసానికి ప్రత్యక్ష నిదర్శనంగా చెప్పు కోవాలి. అడవులను నరకడం, కాంక్రీట్ జంగల్‌ను పెంచడం, మొక్కల పెంపకాన్ని విస్మరించడం, భూగర్భ జలాలను తోడేయడం, ఇసుకను తవ్వితీయడం వంటి అనేకానేక చర్యలు ఇందుకు కారణ మయ్యాయి. దీనికితోడు పర్యావరణ విధ్వంసానికి తోడ్పడే ప్లాస్టిక్ విపరీతంగా వినియోగిస్తున్నాం. ప్లాస్టిక్ ఎంతటి విధ్వంసం సృష్టిస్తుందో ఎండలను బట్టి అర్థం చేసుకోవచ్చు. ఏటా విధ్వంసం జరుగుతున్నా దానిని అడ్డు కునే కఠిన చర్యలను అవలంబించడం లేదు. ఎవరికి వారు మాకేంటి లే అన్న ధోరణిలో ఉన్నారు. ఇవే మనలను అనేకానేక రోగాలకు కారణం చేస్తున్నాయి. అంటువ్యాధుల నివారణకు పరిశుభ్రత ముఖ్యమని హెచ్చరిస్తున్నా ప్రజలు చలించడం లేదు. దశాబ్దాలుగా దేశంలో పర్యావరణ హితమైన చర్యలకు పాలకులు కట్టుబడకపోవడం వల్ల పచ్చదనం మాయమయ్యింది. పచ్చదనం అన్నది లేకుండా పల్లెల్లో ఉన్న చెట్లను ఎక్కడికక్కడ నరికి వేశారు. గతంలో ఇంటిముందు ఉండే చెట్లను కూడా డబ్బుకోసం అమ్ముకున్నారు. ఇప్పుడు చాలా గ్రామాల్లో కోతుల బెడద కారణంగా చెట్లను తెగనరికి వేస్తున్నారు. అందుకే తెలుగు రాష్ట్రాలు ఎండవేడిమికి అతలాకుతలం అవుతున్నాయి. ఉష్ణోగ్రతలు రోజు రోజుకూ పెరిగి పోతున్నాయి. మండే ఎండలకు తోడు పలురాష్ట్రాల్లోను తాగునీటికి కటకట ప్రారంభం అయింది. మూడునుంచి నాలుగు డిగ్రీలు సాధారణ ఉష్ణోగ్రతలకు అదనంగా నమోదవు తుండటంతో ప్రజలు బేజారెత్తుతున్నారు. ఉదయం నుండే మొదలవుతున్న ఎండవేడిమి సాయంత్రం అయినా ఎక్కడా తగ్గకపోవడం మరింత ఆందోళన కలిగిస్తోంది. ఈ క్రమంలో మన వాతావరణంలో మార్పులు రావడం లేదు. అకాల వర్షాలు..తట్టుకోలేని ఎండలు..తట్టుకోలేని చలిగాలులు మనలను ఉక్కిరి బిక్కిరి చేస్తున్నాయి. పాలకులకు ఇవేవీ పట్టడం లేదు. ఎందుకంటే ఉన్నన్నాళ్లూ పదవి అనుభవించి.. తదుపరి ఏమైతే మాకేంటన్న ధోరణిలో ఉన్నారు. కరోనాతో గత రెండేళ్లపాటు పరిశుభ్రత, పారిశుద్ధ్యానికి పెద్దపీట వేశారు. పరిసరాల ను ఎప్పటి కప్పుడు క్లీన్ చేయిం చారు. వీధులను శానిటైజ్ చేసే కార్యక్రమం పెద్ద ఎత్తున చేపట్టారు. సెకండ్ వేవ్ అంతకన్నా తీవ్రంగా ఉన్నా ...థర్డ్‌వేవ్ అంతంతమాత్రంగానే ముగియడంతో మళ్లీ యధాతథ స్థితికి వచ్చారు. ముందులాగా పారిశుధ్య పనులు లాంటివి ఎందుకనో చేయడం లేదు. ప్రజలను వారి మానాన వారిని వదిలేశారు. దీంతో కాలుష్యం మళ్లీ పెరుగుతోంది. ఎక్కడికక్కడ చెత్తకుప్పలు పేరుకు పోతున్నాయి. ప్లాస్టిక్ వాడకంతో కాలువల్లో అవన్నీ నిండి మురుగునీటి పారుదల అస్తవ్యస్తంగా తయారయ్యింది. దేశ వ్యాప్తంగా ఇదే పరిస్థితి నెలకొంది. ప్రజలు కూడా చెత్తను బయటకు విసిరేసి చోద్యం చూస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ తమ బాధ్యత కాదన్న రీతిలో కాలం వణికిస్తే..ఎండాకాలం ఉడికిస్తోంది. ఇలాంటి విపరీత వాతావరణ పరిస్థితులకు మనం చేస్తున్న విధ్వంసం కారణమని గుర్తించడం లేదు. పాలకులతో పాటు.. ప్రజలు కూడా



గడిపేస్తున్నారు. చెత్త పేరుకుపోయిందని ..అందుకు ప్రభుత్వానిదే బాధ్యతన్నట్లుగా దీరాలు తీస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం లాంటి విషయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెద్దగా పట్టింపు లేకుండా ఉన్నాయి. అందుకే ఏటా మొక్కలు నాటుతున్నా..భూగర్భ జలాలు ఇంకేలా చేస్తున్నా.. ఏయేటికాయేడు దేశంలో ఎండలు మండి పోతున్నాయి. పర్యావరణ విధ్వంసం పై దృష్టి పెట్టకపోవడంతో భానుడు చెలరేగిపోతున్నాడు. ఎండ వేడిమి, వడగాడ్పులతో ప్రజలు అల్లాడి పోతున్నారు. ఉత్తరభారతం అయితే మరీ నిప్పుల కొలిమిలా తయారవుతోంది. గతంలో ఎప్పుడూ లేనంతగా ఈ యేడు చలికాలం ఇందుకు బాధ్యులే. కొన్ని రోజులుగా క్రమంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు రికార్డు స్థాయికి చేరుతున్నాయి. గాలిలో తేమ శాతం తగ్గిపోతోంది. మేఘాలు తొలగిపోయి పూర్తిగా పొడి వాతావరణం ఏర్పడడంతో సూర్యుని కిరణాలు నిటారుగా తాకుతుం డటంతో రేడియేషన్ పెరిగి భూమి బాగా వేడెక్కి ఉష్ణోగ్రతలు పెరుగు తున్నాయి. మే వరకు ఇదే పరిస్థితి కొనసాగనుందని వాతావరణశాఖ నిపుణులు చెబుతున్నారు. దీనిని కనీసం కొంతయినా తగ్గించడానికి కొంతమేరకు అయినా పరిసరాల పరిశుభ్రతను అలవాటు చేసుకోవాలి. ఇందుకోసం నిరంకుశంగా అయినా ప్రభుత్వాలు ప్రజలను హెచ్చరించాలి. ప్రచండ భానుడి ప్రతాపానికి దేశం అల్లాడుతోందని ఊరుకుంటే ఇకముందు కూడా ఇలాగే ఉంటుంది. ప్రధానంగా గతంలో ఎన్నడూ లేని విధంగా మంచినీటి సమస్య కూడా తీవ్రం అయ్యింది. ఇలాగే మనం ముందుకు సాగితే దేశం ఎడారిగా మారుతుందనడంలో సందేహం లేదు. ఏటా ఎండాకాలం బాధలను వానాకాలంటో గుర్తుంచుకోక పోవడం వల్ల మంచినీటి సమస్యలు పునరావృతం అవుతున్నాయి. తాగునీరు కాదుకదా రోజువారీ వాడకానికి సరిపడా నీటికి కూడా కటకట తప్పడం లేదు. ప్రధాన జలాశయాలు అడుగంటి పోవడంతో భూగర్భ జలాలు పాతాళానికి చేరుకుంటున్నాయి. పాలకులు కూడా కఠినంగా చర్యలు తీసుకుని పర్యావరణ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజులు మరింత భయంకరంగా ఉండడం ఖాయమని పర్యావరణ వేత్తలు హెచ్చరిస్తు న్నారు. ఇంతకాలం మనం చేసిన విధ్వంసం కారణంగానే అన్ని ప్రాంతాల్లో సాధారణం కన్నా మించి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. కనీసం ఒక్కొక్కరు ఒక్కో మొక్క నాటుతూ పోయినా కొంతయినా ఉపశమనం లభించేది. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోతే కరోనాలాంటి వైరస్‌లు ఇకముందు కూడా దాడి చేస్తాయని గుర్తించాలి. ప్రభుత్వాలను తిడుతూ కూర్చునే బదులు మన ఇంటినుంచే పరిశుభ్రత అన్నది అలవాటు కావాలి. మంచి అలవాట్లను ఊరూవాడా విస్తరింప చేసుకోవాలి. పాత అలవాట్లను పునరుద్ధరిం చాలి.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

–ఎడిటర్.

# కృతజ్ఞత

"మామయ్య బయటికి వెళ్తున్నా" అన్నాడు బాలు .
"చదువుకోవడం ,రాసుకోవడం అయిందా మరి ?"అని అడిగాడు సంతోష్
." ఆ అయింది మామయ్య "అంటూ బయటికి వెళ్లాడు బాలు.
సంతోష్ తన పెరట్లోని మొక్కలకు పాదులు తవ్వాడు, నీళ్ల పెడదామని మోటర్ దగ్గరికి వెళ్ళాడు .కింద ఉన్న కరెంటు (మోటార్) తీగను చేతితో పైకి పెట్టబోయాడు అంతే "గర్ ర్ ర్" మని శబ్దం వచ్చింది !
సంతోష్ "వాహ్!"" అనీ గట్టిగా కేక వేశాడు. తీగ ను పట్టుకునే గిల గిల కొట్టుకోసాగాడు సంతోష్.



ఇంట్లో నుండి బయటకు వచ్చిన సంతోష్ భార్య రమా బోరున ఏడవ సాగింది. రమా ఏడుపుకు చుట్టుప్రక్క వాళ్ళందరూ వచ్చి గుమిగూడారు "అయ్యో మంచి మనిషి కరెంటు తీగకు కొట్టుకుంటున్నాడు. మనకేమో కరెంటు గురించి తెలియదాయే, ఏం చేసేది "అని అంటున్నారు
ఇంతలో క్రికెట్ ఆడుతున్న బాలు బ్యాట్ తోనే పరిగెత్తుకుని అక్కడకు వచ్చాడు

.సంతోష్ పట్టుకున్న తీగను కొట్టడానికి బ్యాట్ ను పైకి ఎత్తాడు

"అదేంటీ అబ్బాయా మీ మామయ్య మీద కోపమా!? ఆటలాడడానికి వెళ్ళ కుండా, బడికి వెళ్ల మంటాడనా!? కొడుతున్నావు"అన్నాడు రంగయ్య.
అయినా బాలు రంగయ్య మాటను పట్టించుకోకుండా ఎత్తిన బ్యాట్ దించకుండా గట్టిగా తీగను కొట్టాడు
అంతే సంతోష్ తీగ కు దూరంగా పడ్డాడు కానీ కదలకుండా ,అరవకుండా ,ఉండిపోయాడు!.
సంతోష్ దగ్గర కు వెళ్లిన ఆతని భార్య రమా "అయ్యో నాకు అన్యాయం అయిపోయింది !!"అని మళ్ళీ బోరు బోరు న ఏడవసాగింది.
"అత్తయ్య మామయ్యకు ఏం కాలేదు "అంటూ బాలు సంతోష్ ఛాతి మీద రుద్దసాగాడు "
అయ్యో సచ్చినోడ్ని ఇంకా చంపుతున్నావ్ ఏంటి అబ్బాయ్ " అని చంద్రయ్య అన్నాడు
అయినా బాలు ఆగకుండా అలాగే రుద్దసాగాడు
కాసేపటికి నిద్రలో నుండి లేచి నట్టుగా కళ్ళు నులుముకుంటూ "ఏమైంది ?ఎవరికి ఏమైంది ?ఇక్కడ ఎంత మంది ఉన్నారు ఏంటి ?"అని అడిగాడు సంతోష్.
"నీకు కరెంట్ షాక్ కొట్టింది మామయ్య "అన్నాడు బాలు .
"ఆ మరి నన్ను ఎవరు కాపాడార "ని కంగారుగా అడిగాడు సంతోష్ .
అక్కడున్న జనాలు ఒకరి మొహాలు ఒకరు చూసుకో సాగారు.
"నిన్ను నీవే కాపాడుకున్నావ్ మామయ్య "అన్నాడు నవ్వుతూ బాలు .
"నన్ను నేనే కాపాడుకోవడం ఏంట్రా ?అర్థమయ్యేలా చెప్పరా బాలు "అని చిరాగ్గా మొహం పెట్టి అన్నాడు సంతోష్.
"మా అమ్మానాన్నలు చనిపోయాక ఆనాద సయిన నన్ను నీవు చేరదీసావు , బడిలో చేర్పించావు కదా మావయ్య. బడిలో ఓరోజు మా సైన్స్ టీచర్ కరెంటు ప్రమాదం గురించి చెప్పారు 'కరెంటు తీగ కు అంటుకుపోయిన వ్యక్తిని కాపాడే టప్పుడు ఆ వ్యక్తిని ముట్టుకోకుండా కట్టే తో కొట్టి వే రు చేయమన్నారు 'అంతే కాదు అలా కరెంట్ ప్రమాదానికి గురైన వ్యక్తి అపస్మారక స్థితిలో ఉండిపోతే 'వెంటనే ఆ వ్యక్తి ఛాతి దగ్గర చేతి తో రుద్దితే ఆగి ఆగి నట్లు వున్న గుండె మళ్ళీ యథావిధిగా కొట్టుకో సాగుతుందనీ 'చెప్పారు అలా మా టీచరు చెప్పినట్లుగానే చేశాను నిన్ను కాపాడుకోగలిగాను "అంతే మామయ్య 'అన్నాడు బాలు
"భలేవాడివి బాలు నీవు చేసే పనులు చదువుకొని పల్లెటూరి వాళ్ళ మైన మేము అర్థం చేసుకోలేకపోయామ్, నిన్ను అపార్థంచేసుకున్నాం నీవు చిన్నవాడివి అయినా మా పెద్ద వాళ్ళు ఎవరు చేయలేని గొప్ప పని చాలా ధైర్యంగా చేసావ్ బాలు" అన్నారు ఏక కంఠంతో రంగయ్య ,చంద్రయ్య లు .
ఆ రోజు మా టీచరు చెప్పి ఉండకపోతే ఈ రోజు నేను మా మామయ్యను కాపాడుకోలేక పోయే వాడినేమో మళ్లీ అనాథ పిల్లవాడ్ని అయ్యే వాడినేమో అంటూ కన్నీళ్లు పెట్టుకున్నాడు బాలు.
"బాలు నా పోయే ప్రాణాన్ని కాపాడావ్, నిన్ను ఈ జన్మలో మర్చిపోను రా "అంటూ బాలు భుజం మీద చేయి వేసాడు సంతోష్ .
."మామయ్య నిన్ను నేను మరచిపోను నీవు నన్ను మర్చిపోవు కానీ మనం కరెంట్తో ఎంత జాగ్రత్తగా ఉంటే అంత మంచిదని ఎప్పుడూ గుర్తు పెట్టుకుందామ్ " అన్నాడు బాలు .
సంతోష్ రమ తో పాటు అక్కడున్న వాళ్ళందరూ గట్టిగా నవ్వారు

– అమ్మిన వెంకట అమ్మిరాజు
పేరూరు : 9440708656

# బండి సంజయ్‌కు దమ్ముంటే ధాన్యం కొనేలా చేయాలి

## వడ్లు పండించమన్న సంజయ్ కొనే బాధ్యతను తీసుకోవాలి

## తెలంగాణ పట్ల కేంద్రంమంత్రి వైఖరి దారుణం: వేముల

హైదరాబాద్,మార్చి26: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌కు ఒంట్లో నెత్తురుంటే, మగాడైతే కేంద్రంచే ధాన్యం కొనిపించాలని రోడ్లు, భవనాల శాఖ మంత్రి ప్రశాంత్ రెడ్డి సవాల్ విసిరారు. తెలంగాణ బిజెపి అధ్యక్షుడిగా వడ్లు పండించాలని అన్న సంజయ్ తన హామీని నెరవేర్చాలన్నారు. ఇందుకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా సహకరిస్తుందని స్పష్టం చేశారు. వడ్లు పండిస్తే కేంద్రమే కొంటుందన్న సంజయ్ వ్యాఖ్యలకు సంబంధించిన ఆడియోను ఆయన మీడియా సమావేశంలో వినిపించారు. తెలంగాణ భవన్‌లో మంత్రి ప్రశాంత్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. పంజాబ్‌లో వరి ధాన్యం, గోధుమలను సేకరిస్తున్న మాదిరిగానే తెలంగాణ నుండి వానాకాలం, యాసంగి ధాన్యం సేకరించాలని కేంద్రాన్ని కోరామని తెలిపారు. కానీ కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ వ్యవహరించిన తీరు, తెలంగాణ ప్రజలను అవమానించిన తీరు గుండెల నిండా బాధ నింపిందని ఆవేదన వ్యక్తం చేశారు. మీ ధాన్యం మీరే కొనండి.. మీ నూకల బియ్యాన్ని మీ ప్రజలకు మీరు అలవాటు చేయండి.. మేము పీడీఎస్ బియ్యం ఆపేస్తాం.. మీరు నూకలను పీడీఎస్ కింద ఇవ్వండని పీయూష్ గోయల్ వ్యాఖ్యానించడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజలను అవమానించిన కేంద్ర మంత్రి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వనని చెప్పిన కిరణ్ కుమార్ రెడ్డి దిక్కు లేకుండా పోయాడని గుర్తు చేశారు. తెలంగాణకు అన్యాయం చేసే పార్టీలు కనుమరుగవడం ఖాయమన్నారు. యాసంగిలో వరి వేస్తే కేంద్రంతో కొనిపిస్తానని బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలను ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. కేసీఆర్‌ను పట్టించుకోవద్దని బండి అన్నారు. ఇప్పుడేమో రాష్ట్రం సహకరించట్లేదని బండి అంటున్నారు. వారు ఏం మాట్లాడుతున్నారో ఎవరికీ అర్థం కావడం లేదన్నారు. బండి సంజయ్ అసలు మనిషేనా.. బీజేపీ అధ్యక్షుడేనా అని ప్రశాంత్ రెడ్డి ప్రశ్నించారు. ఇలాంటి బాధ్యతారహితమైన వ్యక్తి ఓ పార్టీ అధ్యక్షుడిగా ఉన్నందుకు సిగ్గుపడుతు న్నామని అన్నారు. తెలంగాణ పట్ల కేంద్రం వివక్షతతో ఉంటే కనీసం బిజెపి నేతలు మాట్లాడక పోవడం దారుణమని అన్నారు. ఇంతకన్నా దౌర్భాగ్యం మరోటి ఉండదని ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రజలు కేంద్రానికి బిజెపికిబుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు.

# మార్చి 27...ప్రపంచ రంగస్థల దినోత్సవం

## "తెలంగాణకే తలమానికమైన ధర్మపురి నాటక సంస్థ"

తెలంగాణలోనే మొదటిదిగా, తెలంగాణకే తలమానికంగా, ధర్మపురి పుణ్య క్షేత్రంలోని శ్రీ లక్ష్మనరసింహ నాట్య మండలి గత 85 సంవత్సరాలకు పైగా, కళామత ల్లికి ఎనలేని సేవలందిస్తూ తనకంటూ ఒక ప్రత్యేకతను సంతరించుకుంది. సనాతన ఆర్ష విద్యా సభ్యతా సంస్కృతులకు నిలయమైన ఈ క్షేత్రంలో, 1936 లో ప్రారంభమైన నాటక సంస్థ 3 తరాల నటులతో పలు పౌరాణిక సాంఘిక చారిత్రక నాటకాలు – నాటికలు ప్రదర్శిస్తూ రాష్ట్రంలోని పలు ప్రాంతాలు ప్రజాభిమానాన్ని చూర గొన్నది. గోదావరి తీరస్థ ప్రాచీన తీర్థము, పుణ్య క్షేత్రము అయిన ధర్మపురి పట్టణం, వేల సంవత్సరాల నుండి ఉజ్వల సాంస్కృతిక, వైదిక, నాగరికత, కలిగివున్న క్షేత్రంగా... ఆర్ష విద్యతో పాటు, సంగీతాది లలిత కళలకు నిలయంగా వాసికెక్కింది. తెలంగాణ ప్రాంతంలో సాంస్కృతిక చైతన్యం అంతగా లేక, స్తబ్ధంగా ఉన్న రోజుల్లో, స్థానికుల సహకారంతో స్థాపించబడిన నాటక సంస్థ, తెలంగాణ లోనే మొదటిదిగా నిలువ కలిగింది.

ఇది ప్రారంభం అయ్యే నాటికి తెలుగు భాషకు విలువ లేని "ఉర్దూ రాజభాష"గా గల నిజాం రాష్ట్ర ప్రభుత్వం ఒక వైపు... భారతీయ సంస్కృతికి వైద్యులకు కళలకు విలువ ఇవ్వని



కేంద్ర ఆంగ్ల ప్రభుత్వం మరోవైపు, అననుకూల వాతావరణం ఉండేది. అయినా స్థానికుల అభిమానం, ధనం, సేవాభావం, ఈ సంస్థకు ఊపిరి పోసాయి. కీర్తిశేషులు కాసర్ల వెంకట రాజయ్య శిక్షణలో, దర్శకత్వంలో, తొలి తరం నటులు "సతీ సావిత్రి" నాటక ప్రదర్శనతో ప్రారంభించి, అనంతర కాలంలో వెను తిరిగి చూడకుండా, సుమారు పాతిక పౌరాణిక నాటకాలు... ద్రౌపతి వస్త్రాపహరణం, భక్త ప్రహ్లాద, శ్రీకృష్ణ తులాభారం, లవకుశ, భక్త రామదాసు, సతీ సక్కుబాయి, సతీ తులసి, శ్రీకృష్ణ రాయబారం, పాండవోద్యోగం వంటి అనేక నాటకాలు ప్రదర్శించారు. ఆరోజుల్లో ఈ నటులు ప్రదర్శించని పౌరాణిక నాటకమే లేదంటే అతిశయోక్తి లేదేమో. కాకెరి లక్ష్మీ కాంత శాస్త్రి, రొట్టె చంద్రశేఖరశాస్త్రి, సంగనభట్ల మాణిక్య శాస్త్రి, తెలంగాణ త్యాగయ్య చాచం కృష్ణయ్య, జగన్నగారి విశ్వనాథశాస్త్రి లాంటి ఉద్దండులు, వారి సరసన దెమ్మ బాలకృష్ణయ్య స్త్రీ పాత్ర ధారిగా తొలి తరం నటులు బహు ప్రశంసా పాత్రులు అయినారు. నాటక సంస్థ రథసారథులలో ఒకరైన కే. వీ. కేశవులు ( రాష్ట్ర మాజీ మంత్రి), 1946 లో మంచిర్యాలలో ఆంధ్ర సారస్వత పరిషత్తు మహా సభలలో, శ్రీకృష్ణ తులాభారం నాటకాన్ని ప్రదర్శింప చేయగా, సురవరం ప్రతాపరెడ్డి, మాడపాటి హనుమంతరావు, నార్ల వెంకటేశ్వరరావు వంటి ప్రముఖులు నాటకాన్ని కాంచి, బహుధా ప్రశంసించారు. తర్వాత కాలంలో దేవులపల్లి రామానుజరావు, కాళోజీ నారాయణరావు, పివి నరసింహారావు, స్థానం నరసింహారావు లాంటి మేధావుల ప్రశంసా పాత్రమైంది. స్థానిక దైవం లక్ష్మీ నరసింహ బ్రహ్మోత్సవాలలో, ప్రత్యేక ఓపెన్ థియేటర్ లో ప్రదర్శిత నాటకాలకు జనం టిక్కెట్టు కొని మరీ చూసేవారు. ఆ రోజుల్లోనే సొంత నాటక ప్రదర్శన శాల ఉండేది. రకరకాల సీనరీ పరదాలు, మేకప్ సామగ్రి, గదలు, కిరీటాలు,



ఉయ్యాలలు, నిచ్చెనలు, ఫైర్ వర్క్స్, వగయిరా సకల హంగులతో అట్టహాసంగా ఉండేది.


మొదటి తెరపై భారతమాత చిత్రపటం కలిగి ఉన్న ఈ సంస్థ ఆ రోజుల్లో పెద్ద సాహసమే చేసింది. ఎందుకంటే ఇది రాజ ద్రోహం కిందకు వచ్చేది. ఫైర్ వర్క్స్ లో యముని రాక, నారదుని మబ్బుల్లో ప్రయాణం, శిశుపాలుని శిరచ్ఛేదం, ప్రహ్లాదుని అగ్నిగుండంలో వేయడం, ద్రౌపదికి కృష్ణుడు చీరలు అందించడం, వంటి ఎన్నో అద్భుతాలను కశోజ్జల శివరామయ్య పర్యవేక్షణలో చూపారు. రెండవ తరం నటులు దశాబ్దకాలం ప్రదర్శన ఇవ్వగా, నాటి సీనియర్ నాయకులు దాద గారి కిషన్ రావు నిర్వహణలో, సంస్కృతాంధ్ర డిగ్రీ కళాశాలకు ప్రారంభ నిధుల సేకరణ గావించారు. గయోపాఖ్యానం నాటకం తెలంగాణ లోని చాలా ప్రాంతాల్లో రొట్టె విశ్వనాథశాస్త్రి, గుండయ్య శాస్త్రి, పెండ్యాల శంకర్, ఓజ్జల రామచంద్రం, నరసింహ చారి, గుండి హనుమాన్లు, భోగం పురుషోత్తం వంటి మేటి నటులతో ప్రదర్శించారు. మూడవ తరంలో పౌరాణిక నాటకాలతో పాటు వీరపాండ్య కట్ట బొమ్మన, వీర కాపయ, నాగమ నాయకుడు లాంటి చారిత్రక నాటకాలు పెక్కు సాంఘిక నాటకాలు ప్రదర్శనలను కొనసాగిస్తున్నారు. 1984 లో జిల్లా కలెక్టర్ కె ఎస్ శర్మ, 1991 లో కలెక్టర్ బన్వర్ లాల్ ఆహ్వానం మేరకు, వారి సమక్షంలో కరీంనగర్ కళాభారతిలో ప్రదర్శనలిచ్చి బహుమతులు అందుకున్నారు. 1989 లో తెలుగు విశ్వ విద్యాలయం నిర్వహించిన, సాంప్రదాయ పద్య నాటక పోటీలలో సూర్యాపేటలో "కట్టబొమ్మన" ప్రదర్శించారు. 2016లో వరంగల్ లో, వేణుమాధవ్ ఆడిటోరియంలో... అనంతరం హైదరాబాదులోని రవీంద్ర భారతిలో.. ప్రదర్శన ఇవ్వడం జరిగింది. నిధులు ప్రోగు చేసి సొంత సామగ్రిని సమకూర్చు కున్నారు.

ప్రస్తుత నటులలో కొందరు వీడియో, చలన చిత్రాలలో అవకాశాలు పొందారు. విద్యావేత్త విశ్రాంత ప్రాచార్యులు డాక్టర్ సంగనభట్ల నరసయ్య, బహుముఖ ప్రజ్ఞాశాలి, నటులు కొరిడె నరహరిశర్మ, కాకెర్ల దత్తాత్రేయ, ఎస్ రామకృష్ణయ్య, మునిగాల కిషన్ తదితరులు చారిత్రక నటులుగా మిగుల గుర్తింపు పొందారు 1993 లో తెలుగు యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ పేర్వారం జగన్నాథం ద్వారా నిధులు పొంది, స్వర్ణోత్సవాలు జరిపి,

గయోపాఖ్యానం నాటకం ప్రదర్శించి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సినీ దర్శకులు దివంగత బి. ఎన్. నారాయణ చేత కళాకారులకు సన్మానాలు చేయించారు.

సావనీర్ విడుదల చేశారు. 1955 లో ఈ సంస్థ కళాకారులకు ఆంధ్ర నాటక పరిషత్తు 1983 లో ఆంధ్ర ప్రదేశ్ నాటక అకాడమీ కాకర లక్ష్మీకాంత శాస్త్రికి, పెండ్యాల సీతారాములకు ఘనంగా సత్కారం చేశాయి. స్థానిక డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ నర్సయ్య నాటక రంగంలో చేసిన కృషికి గుర్తింపుగా గ్రామీణ కళా జ్యోతి అవార్డు లభించింది.

నలుగురు వృద్ధ కళాకారులకు గత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెన్షన్ పథకాలను మంజూరు చేసింది. ఎనిమిదిన్నర దశాబ్దాలకు పైగా కళామతల్లికి సేవ చేస్తూ సాంప్రదాయక పద్య నాటకాలను బ్రతికిస్తున్న అపురూప అరుదైన నాట్యమండలి 2017 ఏప్రిల్ 2,3 తేదీలలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు కే.వీ. రమణాచారి, నాటి ప్రభుత్వ చీఫ్ విప్, నేటి రాష్ట్ర సంక్షేమ శాఖల మంత్రి కొప్పుల ఈశ్వర్, బీసీ కమిషన్ చైర్మన్ బీ. ఎస్.రాములు తదితర ప్రముఖులు హాజరు కాగా, 80 వసంతాల వేడుకలు ఘనంగా నిర్వహించు కున్నారు. ప్రస్తుతం నరహరి శర్మ ఆధ్వర్యంలో, నర్సయ్య పర్యవేక్షణలో, దత్తాత్రి నిర్వహణలో, రామకిష్టయ్య, చంద్రమౌళి, వెంకట రమణ, కిశోర్, మహేందర్, సురేశ్, బాలకృష్ణ, శేఖర్, నర్సింహమూర్తి, జన్మంచి నరసయ్య, వంశీ కృష్ణ, నరహరి, అమర్,అనిల్, లకు తోడు కాకెరి అరుణ, సంగనభట్ల ప్రతిభ తదితరులు స్త్రీ పాత్రలను పోషిస్తూ, పౌరాణిక చారిత్రక నాటకాల ప్రదర్శనలను కొన సాగిస్తున్నారు.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

### మానసికి రుగ్మతలకుదూరం కావాలి !(ఆధ్యాత్మిక చింతన )

తిరుమల,జూలై27 : మన శరీరంలోకి వెళ్లిన ఆహారం 24 గంటల్లో... మలినంగా బయటికి వెళ్లిపోవాలి. మన శరీరంలోకి వెళ్లిన నీరు 4 గంటల్లో బయటికి వెళ్లిపోవాలి, లేకపోతే జబ్బులు తప్పవు. మన శరీరంలోకి వెళ్లిన గాలి ఒక నిముషంలోగా బయటికి వెళ్లిపోవాలి లేకపోతే మనం రోగ గ్రస్థులం అవుతాం. లేకపోతే ఆ మలినాలు జబ్బులకు కారణం అవుతాయి. అలాగే మనలోకి చేరిన కోపం, అసూయ, ద్వేషం, మోసం... ఇలాంటివన్నీ సంవత్సరాలుగా మనలోనే ఉంటే... ఏమౌతుందో తెలుసా... మనం నిత్య రోగగ్రస్తులుగా మారుతాం. మన శరీరంలో మార్పులు వస్తాయ. అనుకోని జబ్బులు ప్రవేశిస్తాయి. వీటిని అదుపులో పెట్టుకోవాలని మన పూర్వీకులు పదేపదే చెప్పడంలో ఉన్న ఆంతర్యాన్ని గుర్తించాలి. మన శరీరంలోకి అధిక మొత్తంలో ప్రాణశక్తిని చేర్చే ఏకైక మార్గం ధ్యానం, యోగాయే... అందుకే భారతీయ ఋషులు ధ్యానం, యోగ మార్గాన్నే అనుసరించారు.రోజూ కనీసం అర గంట...ధ్యానం, యోగ చెయ్యండి... ఆరోగ్యంగా జీవించండని తెలిపారు. అలాగే నెగెటివ్ థాట్స్‌కు దూరంగా ఉండాలి. అలా ఉంటేనే మన అవయవాలు సక్రమంగా పనిచేస్తాయి. లేకుంటా వాటిపై ప్రభావం పడి అవి పనిచేయకుండా చచ్చుపడతాయి. మనకు వయసు పెరిగితే... ఆయుష్షు తగ్గుతుంది. కానీ మనసును నియంత్రణలో ఉంచుకుంటే సానుకూల వాతావరణం ఏర్పడుతుంది.మనలో చేరి బయటికి వెళ్లిపోకుండా తిష్ట వేసుకొని... మన జీవితాల్ని మృతప్రాయం చేస్తున్న కోపాన్ని, ఒత్తిడిని, ద్వేషాన్ని, బద్ధకాన్ని, అనారోగ్యాన్ని ప్రతి రోజూ ధ్యానం, యోగ చెయ్యడం ద్వారా ప్రాణశక్తిని ఎక్కువగా పొంది నెగెటివ్ ఎనర్జీ దూరం చెయ్యాలి. అప్పుడు బతికున్నంత కాలం మన శరీరం తేలికగా ఉల్లాసంగా ఉంటుంది.

# ఉక్రెయిన్ ఆరోగ్య కేంద్రాలపై 72సార్లు దాడి

## రష్యా యుద్ధంపై ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడి



జెనీవా,మార్చి26: ఉక్రెయిన్‌లోని హాస్పిటళ్లు, అంబులెన్సులు, డాక్టర్లపై వేర్వేరుగా 70 దాడులు జరిగినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ చెప్పింది. ఆ దాడుల సంఖ్య రోజువారీగా పెరుగుతున్నట్లు ఆందోళన వ్యక్తం చేసింది. ఆరోగ్య కేంద్రాలపై దాడి ఆధునిక యుద్ధంలో వ్యూహాత్మక చర్యగా మారినట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ తెలిపింది. ఫిబ్రవరి 24వ తేదీ నుంచి ఇప్పటి వరకు ఉక్రెయిన్‌లో హెల్త్‌కేర్ కేంద్రాలపై 72 దాడులు జరిగినట్లు డబ్ల్యూహెచ్‌వో ధ్రువీకరించింది. ఈ దాడుల్లో సుమారు 71 మంది మృతిచెందారని, 37 మంది గాయపడినట్లు ఆరోగ్య సంస్థ వెల్లడించింది. వైమానిక దాడుల వల్ల హాస్పిటళ్లు ధ్వంసం అయ్యాయని, మెడికల్ ట్రాన్స్‌పోర్ట్స్, సప్లయ్ స్టోర్స్ కూడా దెబ్బతిన్నట్లు డబ్ల్యూహెచ్‌వో చెప్పింది. కొన్ని సందర్భాల్లో వైద్య ఆరోగ్య సిబ్బందిని, రోగుల్ని కూడా కిడ్నాప్ చేసినట్లు తెలుస్తోంది. రోజువారిగా హాస్పిటళ్లను టా÷-గ్గ÷ట్ చేస్తున్న ఘటనలు పెరగడం ఆందోళనకరంగా ఉన్నట్లు ఉక్రెయిన్ ప్రతినిధి జార్నో హబిచ్ తెలిపారు. డాక్టర్లు, నర్సులకు ఆరోగ్య కేంద్రాలు సురక్షిత ప్రదేశాలు కావాలని, కానీ ఇలా జరగడం దారుణమన్నారు.

## కుని ఆపరేషన్ల కోసం వచ్చిన మహిళల పడిగాపులు

### భువనగిరి ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం

యాదాద్రి భువనగిరి,మార్చి26: కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కోసం వచ్చిన మహిళలను వేచిచూసేలా చేసిన వైద్యులు ..తీరా సమాయానికి కాదుపొమ్మంటూ పంపించి వేశారు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చోటుచేసుకుంది. సర్జరీ చేస్తామని చెప్పి సరైన సమయానికి వైద్యులు వెళ్లిపోయారని మహిళలు ఆందోళన వ్యక్తం చేసారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో శనివారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపు నిర్వహించారు. రెండు మండలాలు అని చెప్పి, తీరా ఒకే మండలానికి చెందిన మహిళకు కుటుంబ నియంత్రణ చేస్తామని డాక్టర్లు చెప్పారు. దీంతో ఆపరేషన్ ఉంటుందని ఉదయం నుంచి ఏం తినకుండా వచ్చిన మహిళలు డాక్టర్లపై గొడవకు దిగారు. ముందే చెబితే వెళ్లేవాళ్లం కదా.. ఇంజక్షన్ ఇచ్చి, వెయిట్ చేపించి తీరా సాయంత్రానికి సర్జరీ చేయమంటారా అంటూ సీరియస్ అయ్యారు మహిళల బంధువులు. అయినా వారి మాటలు పట్టించుకోకుండా డాక్టర్లు ఎవరికి ఆపరేషన్ చేయకుండా వెళ్లిపోయారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి , రాజాపేట మండలాలకు చెందిన 100కి పైగా మహిళలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం శనివారం ఉదయం భువనగిరి ఆస్పత్రికి వచ్చారు. వారిని సంబంధిత మండలాల ఆశా కార్యకర్తలు ఆపరేషన్ కోసం తీసుకొచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆపరేషన్ కోసం 12 మందికి మత్తు ఇంజక్షన్లూ ఇచ్చారు. అయితే చివరకు డాక్టర్లు ఈ రోజు రాజపేట మండలం వాళ్ళకే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహిస్తామని, తుర్కపల్లి మండలం వాళ్లకు వచ్చే నెల 5న చేమని ఆశా కార్యకర్తలకు , కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వచ్చిన మహిళలకు తెలిపారు. దీంతో ఆగ్రహించిన ఆశా కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఆపరేషన్ కోసం వచ్చిన మహిళలు, వారి కుటుంబ సభ్యులు వైద్యుల నిర్ణయం సీరియస్ అయ్యారు. ఉదయం నుంచి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ఆహారం, వాటర్ సేవించకుండా మహిళలు ఆపరేషన్ కోసమే వెయిట్ చేస్తే సాయంత్రం వరకు కూర్చోబెట్టుకొని ఆపరేషన్ చేయమని అంటే ఎలా అని ప్రశ్నించారు. అసలే ఎండాకాలం చిన్నపిల్లలతో వచ్చి తీవ్ర ఇబ్బందులు పడ్డామని బాధితులు తెలిపారు. ఆశా కార్యకర్తలు తమని టార్గెట్ పూర్తి చేయాలని ఒత్తిడి చేసి, తీరా మహిళలను వారి కుటుంబ సభ్యులను ఒప్పించి ఇక్కడికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం తీసుకువస్తే ఆపరేషన్ చేయమని డాక్టర్లు చెప్పారన్నారు. ఇప్పుడు మేము తీసుకొచ్చిన మహిళల కుటుంబ సభ్యులు మమ్మల్ని నిలదీస్తున్నారని ఆశా కార్యకర్తలు, పిహెచ్ సిఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆస్పత్రిలో కొంతసేపు గందరగోళం నెలకొంది. ఆపరేషన్ కోసం వచ్చిన మహిళల కుటుంబ సభ్యులు, ఆశా కార్యకర్తలు, ఆస్పత్రి సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. డిఎంహెచ్ ఓ సాంబశివరావుని సంప్రదించగా.. మహిళలకు ఆపరేషన్ ముందు నిర్ధారణ పరీక్షలు, వారికి మత్తు పడుతుందా? లేదా ? అని చెక్ చేస్తారని అన్నారు. అంతే కానీ మత్తు మందు ఇచ్చి వైద్యులు వెళ్లిపోయారని అనటం కరెక్ట్ కాదన్నారు. ఆపరేషన్ చేసే వైద్యుడికి ఆరోగ్యం సహకరించకపోవటంతో వచ్చే నెల 5న మళ్ళీ క్యాంపు నిర్వహిస్తామని సాంబశివరావు చెప్పుకొచ్చారు.

## చేసిన పనులకు బిల్లు చెల్లించకుండా వేధింపులు

### పంచాయితీ ఆఫీస్‌కు తాళం వేసిన మాజీ సర్పంచ్

జగిత్యాల,మార్చి26: తన హయాంలో నిర్మించిన స్మశాన వాటికకు సంబంధించి 2 లక్షల రూపాయల బిల్లులు ఇవ్వకుండా ప్రస్తుత సర్పంచి వేధిస్తున్నాడని ఆరోపిస్తూ మాజీ సర్పంచ్ కొసరి మహేష్ గ్రామ పంచాయతీ ఆఫీసుకు తాళం వేశారు. రాయికల్ మండలం తట్లవాయి గ్రామపంచాయితీ కార్యాలయానికి తాళం వేసిన ఆందోళన చేపట్టాడు మాజీ సర్పంచి కొసరి మహేష్. 2018కి ముందు తన హయాంలో నిర్మించిన స్మశాన వాటికకు సంబంధించి రూ. 2లక్షల రూపాయల బిల్లులు పెండింగులో పెట్టారని.. తన బిల్లులు అకౌంట్ లో పడినా ఇవ్వడంలేదని.. ఎన్నిసార్లు అడిగినా ఇవ్వకుండా ప్రస్తుత సర్పంచి వేధిస్తున్నాడని ఆరోపించారు. తనది కాంగ్రెస్ పార్టీ కాబట్టే ఇప్పుడున్న టిఆర్ఎస్ సర్పంచ్ ఇబ్బందులు పెడుతున్నారని మాజీ సర్పంచ్ మహేష్ ఆరోపించారు.

## గురుగావ్‌లో మల్టీప్లెక్స్ కడుతున్న ఐఎఎస్

### బీహార్‌కు చెందిన అధికారి అంటూ దాసోజు ట్వీట్

హైదరాబాద్,మార్చి26: తెలంగాణలో పనిచేస్తున్న బీహార్‌కు చెందిన ఓ ఐఎఎస్ గురుగావ్ లో మల్టీప్లెక్స్ కడుతున్నట్లు ఏఐసీసీ అధికార ప్రతినిధి దాసోజు శ్రవణ్ ఆరోపించారు. రూ.450 కోట్లతో మల్టీప్లెక్స్ కడుతోన్న బీహార్ కు చెందిన ఆ ఐఎఎస్ ఎవరో తెలంగాణ ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.



ఇదిలావుంటే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇద్దరూ తోడు దొంగలేనని, ఆ తోడు దొంగల ఆటలను ప్రజలు గమనిస్తున్నారని ఆయన హెచ్చరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ధరలు పెంచి ఒకరిపై ఒకరు చేస్తున్న ధర్నాలు చూసి ప్రజలు నవ్వుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమస్యను పక్కదారి పట్టిస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రం ఆదాయం కోసం ధరలు పెంచడమొక్కడే మార్గమా అని ప్రశ్నించారు. పెంచిన పెట్రోల్, డీజిల్, సిలిండర్ పన్నులపై రాయితీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. డిస్కంలకు రాష్ట్ర ప్రభుత్వం బాకీ ఉన్న రూ. 12వేల కోట్ల బకాయిలు చెల్లించి ప్రభుత్వ చిత్తశుద్ధిని చాటుకోవాలన్నారు. పెంచిన ధరల తగ్గింపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటానికి సిద్ధం అవుతోందని ఆయన ప్రకటించారు. కాంగ్రెస్ ఆందోళనతో ప్రజలను చైతన్యం చేస్తామని అన్నారు.

## కార్మికుల సార్వత్రిక సమ్మెకు యూటిఎఫ్ మద్దతు

హైదరాబాద్,మార్చి26:దేశంలో ధరల పెరుగుదల, ఉద్యోగాల్లో కోత, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం, కార్మిక చట్టాల్లో మార్పులకు వ్యతిరేకంగా మార్చి 28, 29 తేదీల్లో జరుగుతున్న సార్వత్రిక సమ్మె ను తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) సంపూర్ణంగా బలపరుస్తున్నట్లు టిఎస్ యుటిఎఫ్ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఏకపక్షంగా తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానం 2020 ని రద్దు చేయాలని, ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు ముప్పుగా పరిణమించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 28,29 తేదీల్లో కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ సార్వత్రిక సమ్మెను, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన గ్రామీణ భారత్ బంద్ పిలుపును విజయవంతం చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది. సార్వత్రిక సమ్మెకు మద్దతుగా మార్చి 27న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో సంఘీభావ ర్యాలీలు నిర్వహించాలని, 28, 29 తేదీల్లో మధ్యాహ్నం సమ్మె ర్యాలీల్లో పాల్గొనాలని నిర్ణయించినట్లు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ÷ూజీఈ కార్యకర్తలు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# పార్టీ ప్రక్షాళన దిశగా కాంగ్రెస్

### కీలక నేతలతో వరుసగా సమావేశాలు

### ఇన్‌ఛార్జిల భేటీలో పలు నిర్ణయాలు

### పెట్రోల్, గ్యాస్, ధరల పెరుగుదలపై నిరసనలకు ప్లాన్

### దశల వారీగా ఆందోళనలకు పిలుపు



న్యూఢిల్లీ,మార్చి26: కాంగ్రెస్ పార్టీని పూర్తిగా ప్రక్షాళన చేయాలని అధిష్టానం అడుగులేస్తోంది. దీనిలో భాగంగా కీలక నేతలతో వరుసగా సమావేశాలు నిర్వహిస్తోంది. శనివారం జరిగిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శులు, ఇన్‌ఛార్జిల భేటీలో కీలక నిర్ణయం తీసుకున్నట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. ఈ మేరకు ధరల పెరుగుదలపై ఫోకస్ పెట్టింది కాంగ్రెస్ పార్టీ. సామాన్యుడి నడ్డి విరుస్తున్న పెట్రోల్, గ్యాస్, ఇతర నిత్యావసర ధరలపై వచ్చేనెల దేశవ్యాప్తంగా ఆందోళనలు నిర్వహించాలని నిర్ణయించింది కాంగ్రెస్ పార్టీ. ఢిల్లీలో మూడు గంటలపాటు కొనసాగిన ఏఐసీసీ మీటింగ్‌లో పార్టీకి పునర్వైభవం తేవడంతోపాటు ఎన్డీయే ప్రభుత్వంలో ధరల పెరుగుదల అంశంపై రాజీలేని పోరాటం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చింది హస్తంపార్టీ. 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో ఘోర పరాభవంతో సమూల ప్రక్షాళనపై ఏఐసీసీ దృష్టి పెట్టింది . అంతర్గత కుమ్ములాటలతో కొట్టుమిట్టాడుతున్న పార్టీని గాడిలో పెట్టేందుకు కసరత్తు చేశారు. పార్టీని బతికించుకోవడంతోపాటు పూర్వవైభవం తెచ్చేలా చర్చించారు. అయితే పార్టీ అధినేత్రి సోనియాగాంధీకి బదులు ప్రియాంకాగాంధీ హాజరయ్యారు. రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి పై పలు సూచనలు, అభిప్రాయాలను నాయకులు అధిష్టానికి విన్నవించారు. ఈ భేటీలో సంస్థాగత నిర్మాణంపై పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బీజేపీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ వారం రోజుల పాటు వినూత్న నిరసనలు చేపట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. మార్చి 31 నుంచి ఏప్రిల్ 7 వరకు దేశ వ్యాప్తంగా దశల వారీగా ఆందోళనలు నిర్వహించాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చింది. అధిక ధరలకు నిరసనగా ఈ నెల 31న గురువారం ఉదయం 11గంటలకు దేశ ప్రజలంతా తమ ఇంటి ముందు, బహిరంగ ప్రదేశాల్లో గ్యాస్ సిలిండర్లు ప్రదర్శిస్తూ.. డప్పులు (థాలీ బజావో) కొడుతూ గంటలు మోగించాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి రణ్‌దీప్ సూర్జేవాలా కోరారు.

## ఎన్నికలు కాగానే బీజేపీ నిజస్వరూపం బయటపడింది

### నిత్యావసరాల ధరల పెరుగుదలతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి

### ధరలు పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తోంది

### బీజేపీపై మంత్రి హరీశ్ రావు మరోసారి ధ్వజం



హైదరాబాద్,మార్చి26: కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై తెలంగాణ ఆర్థిక మంత్రి హరీశ్ రావు మరోసారి ధ్వజమెత్తారు. దేశంలో మళ్లీ ధరలు మండిపోవడానికి కారణం బీజేపీ వైఖరే అంటూ ఆగ్రహం వ్యక్తంచేశారు. పెట్రోల్, గ్యాస్ ధరల పెంపు సామాన్య ప్రజలకు పెనుభారంలా మారాయంటూ హరీష్ రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. నిత్యావసరాల ధరలు కూడా రోజురోజుకూ పెరుగుతుండడంతో ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారంటూ ఆవేదన వ్యక్తంచేశారు. కరోనా ప్రభావంతో ఆదాయం లేక అల్లాడుతున్న ప్రజలను అధిక ధరలు అప్పులపాలు చేస్తున్నాయన్నారు. అయితే.. ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక బీజేపీ నిజస్వరూపం మరోసారి వెల్లడైందని హరీశ్ రావు విమర్శించారు. ధరలు పెంచుతూ సామాన్యుడి నడ్డి విరుస్తోందని ఆగ్రహం వ్యక్తంచేశారు. రాయితీలను భరించాల్సిన కేంద్రం రూ.వేల కోట్ల ప్రజాధనాన్ని కార్పొరేట్ కంపెనీలకు దోచిపెడుతోందని హరీశ్‌రావు బీజేపీపై విమర్శలు గుప్పించారు. ఇదిలాఉంటే.. శనివారం ఉదయం హరీశ్ రావు సతీసమేతంగా శ్రీశైలం పుణ్య క్షేత్రానికి చేరుకొని మల్లికార్జున స్వామి వారి దర్శనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మల్లికార్జునస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు.

## ఒక్క కాశ్మీర్ పండిట్‌కైనా న్యాయం చేశారా

### కేంద్రం తీరుపై మండిపడ్డ కేజ్రీవాల్

న్యూఢిల్లీ,మార్చి26: 'ది కశ్మీర్ ఫైల్స్' సినిమాపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ మరోమారు స్పందించారు. ఈ చిత్రాన్ని యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయాలని ఇంకోసారి ఆయన సూచించారు. అలాగే ఈ మూవీకి వచ్చిన వసూళ్లను కశ్మీరీ పండిట్ల సంక్షేమం కోసం వినియోగించాలన్నారు. కశ్మీరీ పండిట్ల వలస విషయంపై బీజేపీ చెత్త రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు. బీజేపీ ఎనిమిదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉందని.. ఇన్నేళ్లలో ఒక్క కశ్మీరీ పండిట్ల కుటుంబాన్నైనా వారి స్వస్థలానికి పంపారా అని ప్రశ్నించారు. ఈ అంశం మీద బీజేపీ కావాలనే రాజకీయం చేస్తోందని దుయ్యబట్టారు. కాగా, కశ్మీర్ ÷ల్స్ మూవీ గురించి గురువారం తొలిసారి అసెంబ్లీలో కేజ్రీవాల్ మాట్లాడారు. ఈ సినిమాకు ట్యాక్స్ మినహాయించాలని కోరుతున్నారని చెప్పారు.'కశ్మీరీ పండిట్ల పేరుతో కొందరు కోట్ల రూపాయలను దండుకుంటున్నారు. బీజేపీ వాళ్లు మాత్రం సినిమా పోస్టర్లు వేసే పనిలో నిమగ్నమయ్యారు. ఇప్పటికైనా కళ్లు తెరవండి. పన్ను మినహాయింపు ఇవ్వడం కాదు .. వీలైతే ఈ చిత్రాన్ని యూట్యూబ్‌లో అప్‌లోడ్ చేయమని దర్శకుడికి చెప్పండి. దీంతో ప్రజలందరికీ ఈ సినిమా ఉచితంగా అందుబాటులో ఉంటుంది' అని కేజ్రీవాల్ చెప్పుకొచ్చారు. ఆయన వ్యాఖ్యలకు మద్దతు తెలుపుతూ ఆప్ ఎమ్మెల్యేలు బల్లలు చరుస్తూ మద్దతు తెలిపారు.

## కేసీఆర్ పోరాటానికి మద్దతు ఇస్తాం

హైదరాబాద్,మార్చి26: వరుసగా పెరుగుతున్న నిత్యావసరాలు, పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ సిలిండర్ల బాదుడుతో సామాన్యులు నానా అవస్థలు పడుతున్నారు. తెలంగాణలో ఆర్టీసీ, విద్యుత్ చార్జీలు విపరీతంగా పెంచారు. చంద్రబాబు హయాంలో ఛార్జీల పెంపుపై పెద్ద ఎత్తున ఆందోళన జరిగింది. చంద్రబాబు అధికారం కోల్పోయారు. ఇపుడు ధరలు తగ్గించక పోతే, మళ్లీ ఆందోళనలు చేస్తామని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. వరి కొనుగోలు విషయంలో కేంద్ర, రాష్ట్రాలు బాధ్యత తీసుకోవాలన్నారు. కేసీఆర్ బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడడాన్ని స్వాగతిస్తున్నామని, రాష్ట్ర ప్రయోజనాల కోసం కేసీఆర్ చేస్తున్న పోరాటానికి మా మద్దతు ఉంటుందన్నారు. బీజేపీ, టీఆర్ఎస్ తగాదాలా కాకుండా అందరిని కలుపుకుపోవాలన్నారు. అఖిలపక్షంను పిలిచి అభిప్రాయాలు సేకరించి వారితో కలిసి పోరాటం చేయాలన్నారు. రాజకీయాలను, కేంద్ర రాష్ట్ర సంబంధాలను మిలితం చెయ్యవద్దన్నారు. ఎన్నికల ముందు ఫ్రంట్ లు సక్సెస్ కాలేదని వీరభద్రం అభిప్రాయపడ్డారు. రాష్ట్ర సమస్యలపై పోరాడాలి. కేసీఆర్ ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలన్నారు.

### వ్యవసాయ రంగంపై తేటతెల్లమైన

# కేంద్ర బీజేపీ ప్రభుత్వ డొల్లతనం

బూటకమే అని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికతో తేలిపోయిందని, కేంద్ర ప్రభుత్వం అవలంభిస్తున్న రైతు వ్యతిరేక విధానాల వల్ల దేశంలో రైతుల ఆదాయం మరింత దిగజారిపోయిందని వినోద్ కుమార్ ఆందోళన వ్యక్తం చేశారు.

ఆ నెశనల్ సాంపుల్ సర్వే డాటా నివేదిక ప్రొజెక్షన్ ప్రకారం 2022 లో ప్రతి నెల రైతుల ఆదాయం రూ.12,445 ఉంటుందని పేర్కొందని, అసలు లక్ష్యం రూ. 21,146 అని, కానీ కేంద్ర బీజేపీ ప్రభుత్వ విధానాల వల్ల రైతుల ఆదాయం ఎండమావిగానే మారిందని వినోద్ కుమార్ అన్నారు.

రైతుల కోసం వెచ్చించాల్సిన రూ. 67,929.10 కోట్లు వ్యవసాయ శాఖ నాలుగేళ్లుగా కేంద్ర ప్రభుత్వానికి సరెండర్ చేసిందని, ఇది అత్యంత దారుణమైన విషయమని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ తప్పుబట్టిందని, ఏడేళ్ళ కేంద్ర బీజేపీ ప్రభుత్వ పరిపాలనలో రైతులకు ఏ రకంగానూ మేలు జరగలేదని, భవిష్యత్తులో జరుగుతుందన్న ఆశలు కూడా కనిపించడం లేదని పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ స్పష్టంగా తన నివేదికలో పేర్కొందని, ఈ నివేదికతో అయినా కేంద్ర ప్రభుత్వం కళ్ళు తెరవాలని వినోద్ కుమార్ అన్నారు.

పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ నివేదికను చూసి బీజేపీ రాష్ట్ర నాయకులు ఇప్పుడేం చెబుతారు అని వినోద్ కుమార్ సూటిగా ప్రశ్నించారు. కానీ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని పండుగగా మార్చిన ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు రాష్ట్ర రైతులకు సంపూర్ణంగా అండగా నిలుస్తున్నారని, రైతు బంధు, రైతు బీమా పథకాలు అమలు చేస్తున్నారని, పుష్కలంగా నీళ్లు, నిరంతరాయంగా కరెంట్ అందిస్తున్న ఘనత సీఎం కేసీఆర్ కే దక్కుతుందని వినోద్ కుమార్ వివరించారు.

## నెక్లెస్ రోడ్డులో థ్రిల్ సిటీ థీమ్ పార్క్

### వేసవి సందర్భంగా ప్రారంభించిన మంత్రి తలసాని

హైదరాబాద్,మార్చి26: హుస్సేన్ సాగర్ తీరాన నెక్లెస్ రోడ్ లోని థ్రిల్ సిటీ థీమ్ పార్క్ లో శుక్రవారం రాత్రి సమ్మర్ కార్నివాల్ అట్టహాసంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పశుసంవర్థక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నగరంలోని వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు వేలాదిగా తరలిరావడంతో థ్రిల్ సిటీ సందడిగా మారింది. థ్రిల్ సిటీ ప్రారంభించి ఆరు నెలలు పూర్తయిన సందర్భంగా నిర్వహకులు భారీగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ యాదవ్ కేక్ కట్ చేసిన అనంతరం థ్రిల్ సిటీ సమ్మర్ కార్నివాల్ లోగో, ఆన్‌లైన్ బుకింగ్ వెబ్‌సైట్‌ను ప్రారంభించారు. అదేవిధంగా థ్రిల్‌సిటీకి వచ్చే వారికి అందజేసే లక్కీ కూపన్‌ను కూడా మంత్రి విడుదల చేశారు. ఈ నెల 25వ తేదీ నుంచి జూన్ 12వ తేదీ వరకు సమ్మర్ కార్నివాల్‌ను నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు మంత్రికి వివరించారు. సమ్మర్ కార్నివాల్ సందర్భంగా చిన్నారులకు రూ.699 , పెద్దలకు రూ.999 థ్రిల్‌సిటీలో లోపలి ప్రవేశంతో పాటు అన్ని రైడ్లను ఉచితంగా అనుమతించనున్నట్లు చెప్పారు. నిత్యం వివిధ రకాల పని ఒత్తిడులకు గురవుతూ మానసిక ప్రశాంతత కోరుకునే వారికి, కుటుంబ సభ్యులతో సంతోషంగా గడిపేందుకు అనువుగా ప్రపంచ స్థాయి గేమింగ్, వినోద సౌకర్యాలతో థ్రిల్ సిటీ థీమ్ పార్క్‌ను నిర్మించడం జరిగిందని చెప్పారు.

అన్ని వయసుల వారిని ఆకర్షించేలా రైడింగ్ మాన్ స్టర్ థియేటర్, స్ప్లాష్ కోస్టర్, ÷÷-లట్ సిమ్యులేటర్లు, స్కోడా కార్ సిమ్యులేటర్, విర్చువల్ రియాలిటీ గేమ్స్, ఫన్ హౌస్, క్రికెట్ సిమ్యులేటర్, బౌలింగ్ అల్లే, బంపర్ కార్లు, ఫుట్‌సాల్, మ్యాజిక్ ట్రైన్, హార్స్ రంగులరాట్నం, ఇలా అనేకమైన గేమింగ్ జోన్, ఫుడ్ కోర్ట్ ఈ థ్రిల్ సిటీ థీమ్

## దళితబంధును విమర్శించిన వారికి చెంపపెట్టు

**పథకం అమలుతో కిమ్మనని విమర్శకులు**

**సికింద్రాబాద్‌లో పథక లబ్దిదారుల సమావేశంలో తలసాని**

హైదరాబాద్,మార్చి26:దళితులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాల్సిన అవసరం వుందని, అందుకే ప్రభుత్వం దళిత బంధు పథకాన్ని తీసుకు వచ్చిందని మంత్రి



తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ పథకం హుజూరాబాద్‌లో ప్రకటించినప్పుడు విమర్శించారని, ఇప్పుడు పథకం అమలవుతుంటే విమర్శకులు ఎక్కడపోయారని మంత్రి అన్నారు. దళితులను అత్యున్నత స్థాయికి చేర్చాలనే సంకల్పంతో ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకానికి శ్రీకారం చుట్టారని చెప్పారు. తెలంగాణలో దళితుల అభివృద్ధి కి ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందనితలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. అంటరానితనాన్ని రూపు మాపి వారికి మరింత భవిష్యత్‌ను అందించేందుకు ప్రభుత్వం అన్ని విధాలా ప్రయత్నిస్తోందన్నారు. శనివారం సికింద్రాబాద్ లోని హరిహర కళాభవన్ ఏర్పాటు చేసిన దళిత బంధు లబ్దిదారుల అవగాహన సదస్సులో మంత్రి తలసాని శ్రీనివాస్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 74 సంవత్సరాలు దాటినా దళితులు అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. దళిత బంధు క్రింద ఒక్కొక్కరికి 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. లబ్దిదారులు ఎంచుకున్న రంగంలో అవసరమైన శిక్షణ ఇచ్చి ఆయా రంగాలలో రాణించేలా ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు..మొదటి దశలో ఒక్కో నియోజకవర్గ పరిధిలో 100 మందికి దళితబంధును ప్రభుత్వం అమలు చేస్తున్నది. రెండో విడతలో ఒక్కో నియోజకవర్గ పరిధిలో 1500 మందికి ఈ కార్యక్రమం వర్తిస్తుందని మంత్రి తలసాని తెలిపారు. ఇంతటి సాహసోపేత కార్యక్రమం దేశంలో ఎక్కడా అమలు కావడం లేదన్నారు. అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ ఆశయాల సాధన కోసం తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి తెలిపారు.

## మిషన్ కాకతీయతో చెరువులకు మహర్దశ

సంగారెడ్డి,మార్చి26: రాష్ట్రంలో కరువును పారదోలి చెరువుల్లో జలకళను సంతరించేందుకు ప్రభుత్వం మిషన్‌కాకతీయ పథకం ప్రవేశపెట్టి చెరువుల పునరుద్ధరణ పనులు చేపట్టిందని ఆందోల్ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ అన్నారు. గత ప్రభుత్వాల పాలనలో నిర్లక్ష్యానికి గురైన తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణ రాష్ట్రంగా తీర్చిదిద్దడం కోసం ప్రభుత్వం ఎంతగానో కృషిచేస్తుందన్నారు. ఆనవాళ్లు కోల్పోయిన చెరువులను కోట్లాది రూపాయలు వెచ్చించి చెరువుల పునరుద్ధరణకు ఓ మహత్తర కార్యక్రమాన్ని తీసుకవచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందని కొనియాడారు. మిషన్ కాకతీయ పథకంలో నాణ్యమైన పనులు చేపట్టేలా చూడాలని ఇరిగేషన్ అధికారులకు ఎమ్మెల్యే సూచించారు. చెరువుపునరుద్ధరణ పనులకు నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యేతెలిపారు. అనేక గ్రామాల్లో మిషన్ కాకతీయ పనులను ప్రారంభించనున్నట్లు చెప్పారు. ముఖ్యమంతి కేసీఆర్ రైతుల జీవితాల్లో వెలుగులు నింపుతున్నారన్నారు. సీఎం చేపడుతున్న సంక్షేమ పథకాలు యావత్‌దేశాన్ని ఆకర్షిస్తున్నాయన్నారు. వివిధ సంక్షేమ పథకాలతో రాష్ట్రం దేశంలోనే ప్రజాసంక్షేమ రాష్ట్రంగా నిలిచిందన్నారు.



# హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలకు మోగిన గంటా

**హుజురాబాద్ మార్చి 26 (ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్ర బార్ కౌన్సిల్ ఆదేశాల మేరకు హుజురాబాద్ బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధించి ఎన్నికలు నిర్వహించే బాధ్యతలను గూడూరి.సత్యనారాయణరెడ్డి, యస్.జేమ్స్ మరియు సుంకేనపల్లి రాము న్యాయవాదులును అధికారులుగా హుజురాబాద్ బార్ అసోసియేషన్ అధ్యక్షులు నల్లా భూమి రెడ్డి నియమించారు. ఈ ఎన్నికల తేదీ 31-3-2022 రోజున ఉదయం 10:30 గం,,నుండి మధ్యాహ్నం 2:00 గం,,వరకు నిర్వహించి తదనంతరం ఓట్ల లెక్కింపు కార్యక్రమం 3:00 గం,, నుండి మధ్యాహ్నం 5:00 గం,,ల వరకు జరుగుతుందనీ ఎన్నికల అధికారులు తెలిపినారు.

**నామినేషన్ దాఖలు చేసిన పలువురు అభ్యర్థులు**

హుజురాబాద్ బార్ ఎలక్షన్ లో భాగంగా శనివారం రోజు ప్రెసిడెంట్ కు ఎన్.భూమి రెడ్డి, వై.రమేష్, బి.కళాదర్, పి.సత్యనారాయణ, ఎన్.శ్రీనివాస్ ఐదుగురు నామినేషన్లు



వేశారు. అలాగే జనరల్ సెక్రటరీ అభ్యర్థి గా కే.అమరేందర్ రెడ్డి, బి.కుమార్ స్వామి, కె.శంకర్ నామినేషన్లు, మరియు వైస్ ప్రెసిడెంట్ కు కె.సమ్మయ్య, కె.కొండయ్య నామినేషన్లు వేయగా జాయింట్ సెక్రెటరీ కి బి.రమేష్, సయ్యద్, జమీల్ నామినేషన్లు, ట్రెజరీకి కే.దేవయ్య, యతిపతి. అరుణ్ కుమార్ నామినేషన్ వేశారు. లైబ్రేరియన్ కు పి.జోష్నా దేవి నామినేషన్, స్పోర్ట్స్ అండ్ కల్చర్ కు కే.రాజేందర్ నామినేషన్, లేడీ అండ్ రిప్రజెంటేటివ్ కు ఎం. మౌనిక, వి.మాదవి ఇరువురు నామినేషన్లు వేశారని ఎన్నికల అధికారులైన యస్.జేమ్స్ మరియు సుంకేనపల్లి రాము తెలిపారు.




కాయ కల్ప ప్రోగ్రామ్ స్టేట్ టీమ్ శనివారం జనగామ జిల్లా ఆసుపత్రి, మాతా శిశు ఆసుపత్రిలను సందర్శించారు. పాల్గొన్న డాక్టర్ ప్రశాంత్, రాదా కుమారి, రచన, శ్రీనివాస్, జనగామ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పగిడిపాటి సుగుణాకర్ రాజు.

# సారంగాపూర్ మండలంలో గుడుంబా స్థావరాలపై దాడులు

**జగిత్యాల మార్చ్ 26(ప్రజా మంటలు):** సారంగాపూర్ మం. లోని ధర్మానాయక్ తాండా, లక్ష్మీదేవిపల్లి గుడుంబా స్థావరాలపై ఎక్సైజ్ అధికారులు, పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి, గుడుంబా తయారు చేస్తున్న 11 మంది నిందితులను



అరెస్ట్ చేశారు., ఈ దాడులలో 54 లీటర్ల గుడుంబాను,25 కిలోల బెల్లం 6 కిలోల పటికను స్వాదీనం చేసుకొని 200 లీటర్ల బెల్లం పానకం ను ద్వంసం చేశారు. దాడులలో జిల్లా ప్రొహిబిషన్, ఎక్సైజ్ అధికారి, పి శ్రీధర్ తో పాటు జిల్లా టాస్క్ ఫోర్స్, జగిత్యాల,ధర్మపురి, మెట్ పల్లి స్టేషన్ల సిబ్బంది, జగిత్యాల రూరల్ ఎస్ఐ అనిల్, సారంగాపూర్ ఎస్ఐ రామక్రిష్ణ లు పాల్గొన్నారు..

# భక్తుల కోసం శ్రీవారి దర్శనం కోటాని మరింత పెంచండి



**హైదరాబాద్ మార్చ్ 26(ప్రజా మంటలు):** భక్తుల కోసం శ్రీవారి దర్శనం కోటని మరింత పెంచమని – టీటీడీ బోర్డు టీటీడీ బోర్డు డైరెక్టర్ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కొరారు టీటీడీ బోర్డు చైర్మన్ వై.వి.సుబ్బా రెడ్డి నీ హైదరాబాద్ లోని వారి నివాసం కలిసిన టీటీడీ పాలక మండలి సభ్యులు, కోరుట్ల ఎమ్మెల్యే శ్రీ కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. రకరొనా తరువాత పెరుగుతున్న భక్తుల రద్దిని లొ పెట్టుకొని దర్శనం కఒటాను పెంచాలని కొరారు. ఈ సందర్భంగా భక్తులకు అన్ని సౌకర్యాలతో శ్రీవారి దర్శన భాగ్యం కల్పిస్తున్న టీటీడీ బోర్డు కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపి, కోరుట్ల నియోజకవర్గ ప్రజలకోసం శ్రీవారి దర్శనం కోటని మరింత పెంచాలని కోరారు.

# ముగిసిన ఐదు రోజుల ఆంగ్ల శిక్షణా కార్యక్రమం

హుజురాబాద్ మార్చి 26 (ప్రజా మంటలు) : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఆంగ్ల మాధ్యమ స్కూల్లో బోధిస్తున్న హుజూరాబాద్, సైదాపూర్, వీణవంక మరియు శంకరపట్నం ఉపాధ్యాయులకు ఆంగ్ల శిక్షణ కార్యక్రమం ముగిసింది. ఒకటవ తరగతి నుండి ఎనిమిదవ తరగతి వరకు



వచ్చే విద్య సంవత్సరం నుండి ఆంగ్ల మాధ్యమ లో చక్కని బోధన చేసేందుకు ఈ శిక్షణ నిర్వహించినారు. ఆంగ్ల బోధనా మెళుకువలు , నూతన పద్ధతులు ఆఫ్ లైన్ మరియు డిజిటల్ రూపంలో తర్ఫీదు పొంది ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా బోధించి ప్రజల ఆకాంక్ష ను నెరవేర్చాలని శిక్షకులు కొరినారు. ప్రాథమిక స్థాయి నుండే భాష బోధన నైపుణ్యాలను మరియు బావ వ్యక్తీకరణ సామర్థ్యాలు నేర్చుకోవాలని సూచించారు. పిల్లలకు ఆంగ్ల భాష యొక్క అవసరాన్ని, మాధుర్యాన్ని తేయజేయలన్నరు. రెండు సెంటర్ల లో సుమారు 100 మంది ఉపాధ్యాయులు శిక్షణ లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో హుజురాబాద్, జమ్మికుంట, సైదాపూర్ MEOలు కొమ్మెర



శ్రీనివాస రెడ్డి, విడపు శ్రీనివాస్, కేతిరి వెంకట నర్సింహారెడ్డి, కాంప్లెక్స్ HMs పూరుగొండ సత్యప్రసాద్, కేతిరి శ్రీనివాస్ రెడ్డి లు, డిస్ట్రిక్ట్ లెవల్ మెంటర్స్ కందుకూరి శ్రీనివాస్, రంగు వేణుగోపాల చారీ, శ్రీనివాస రెడ్డి, శివకుమార్, కొండల్ రెడ్డి, వినోద్ లు, CRPలు రంగు దామోదరా చారి, చక్రపాణి, బీస రమేష్, గడ్డం శ్రీనివాస్, మధులు పాల్గొన్నారు.

# తరిగొప్పుల మండలంలోని ఏండిపోతున్న పంట పొలాలు

**మరణమే శరణ్యం అంటున్న రైతులు**

**కాయకష్టం చేసిన రైతులు ఈరోజు ఉరితాళ్లు తప్పవంటున్నారు**

**తరిగోపుల మార్చి 26 (ప్రజామంటలు):** మండలంలోని ప్రతి రోజు సాయంత్రం నాలుగు గంటలకు వ్యవసాయ నికి





సంబంధించిన కరెంట్ తీసివేసి మరునాడు ఉదయం ఏడు గంటల వరకు కరెంటు ఇవ్వడం లేదు వేసిన పంటలు అన్నీ కూడా ఎండిపోతున్నాయి రైతులు నాలుగు నెలల నుండి చేసిన కష్టం వృధా అయిపోతుంది, సంబంధిత అధికారి ఏఈ గారిని అడిగితే ఇంకా ఇలా 15 రోజుల పాటు కరెంటు పోతుంది అని సమాధానమిచ్చారు. ప్రతి నెల రెండవ శనివారం కరెంటు పోతుంది సబ్ స్టేషన్ మెయింటనెన్స్ అని వాట్సాప్ గ్రూపులో మెసేజ్ లు పంపిస్తున్నారు, కదా ఈ పదిహేను రోజులు ఇలానే కరెంట్ కట్ చేద్దాం అని ఎందుకు గ్రూపులో పంపించడం లేదు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖరు రావు గారు రైతులకు 24 గంటల కరెంటు



ఇస్తామని చెప్పారు కదా మరి మీరు ఏ ఫ్రొటో కాల్ ప్రకారం గత నాలుగు రోజుల నుండి మరియు ఇంకా పదిహేను రోజుల వరకు కరెంట్ కట్ చేస్తారు? రైతుల కష్టం నేల పాలు ఒక్కొక్క రైతు సుమారుగా 50వేల నుండి 2లక్షల దాకా పెట్టుబడి పెట్టారు వారికి అండ వ్యవసాయ సంబంధిత అధికారులు చేసే తప్పుల వల్ల రైతులు చనిపోవాల..

# ఆటో కార్మికులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**జనగామ మార్చి 26 (ప్రజామంటలు):** జిల్లావ్యాప్తంగా అన్ని ఆటోలు,కుజరులు,ఆటో ట్రాలీ, టాటా ఏసీ, ట్రాలీ కార్మికులను సార్వత్రిక సమ్మెలో భాగస్వామ్యం చేసేందుకు గాను సిఐటియు



కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విస్తృతంగా ప్రచార కార్యక్రమం

జరుగుతుందని సిఐటియు జిల్లా అధ్యక్షుడు బోట్ల శ్రీనివాస్, ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు జేరిపోతుల కుమార్ అన్నారు. జనగామ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ఇన్ గేట్ అవుట్ గేట్ అడ్డాలు తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమ్మెను జయప్రదం చేయండి అంటూ కరపత్రాలు పంపిణీ వాల్ పోస్టర్లు ఆవిష్కరన గ్రూపు మీటింగ్ లు విస్తృతంగా జరుగుతున్నయని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అదికారంలొకి వచ్చినప్పటి నుండి దేశ సంపదను ప్రజల సంపదను ప్రభుత్వ రంగ సంస్థలను బడా కార్పోరేట్ సంస్థలకు పెట్టుబడి దారులకు అప్పనంగా అమ్ముతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి రాపర్తి రాజు, సిఐటియు పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్,గొల్ల మల్లయ్య, లింగాల ఘన్‌పూర్ మండలాధ్యక్షుడు నిర్మల భాస్కర్, బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నగరపాక రవికుమార్, బూడిద ప్రశాంత్, తాంద్ర ఆనందం,. బాల్నె కుమార్,ఎండి. ఫయాజ్, ఎండీ. అబ్బు, .పి.విజయ్, రవి, దినేష్ పాల్గొన్నారు.

## వడ్డీ వ్యాపారులు రమేశ్, తిరుపతి రెడ్డిల నుండి

# విముక్తి కల్పించండి

## సిపి సత్యానారాయణకు దళిత కుటుంబం మొర

**కరీంనగర్ మార్చి 26 (ప్రజామంటలు):** పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలం తెలుకుంట గ్రామానికి చెందిన వడ్డీ వ్యాపారి గర్వ గందుల రమేశ్, సుభాష్ నగర్ కు చెందిన తిరుపతి రెడ్డిల బారి నుండి తమ కుటుంబాన్ని విముక్తి



కల్పించాలని, తాము అవసర నిమిత్తం తీసుకున్న అప్పుకు, వడ్డీ వ్యాపారి రమేశ్ ఇబ్బందులు తాళలేక తన పెద్ద కుమారుడు వేణు గుండెపోటు తో మరణించాడని, కరీంనగర్ అంబేద్కర్ నగర్ కు చెందిన దాసం మధురమ్మ కరీంనగర్ సిపి సత్యనారాయణ కు మొర పెట్టుకున్నారు. ఈ మేరకు శనివారం సిపి సత్యనారాయణ కు లిఖితపూర్వకంగా మధురమ్మ ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మధురమ్మ మాట్లాడుతూ....2018 ఆగస్టు నెలలో తన భర్త అనారోగ్యం కారణంగా తన స్వంత అవసరాల నిమిత్తం రూ. 5 లక్షల అప్పును రమేశ్ వద్దనుండి తీసుకున్నానని, అప్పు కింద తన ఇంటిని రమేశ్ తన పేరుమీద మార్టిగేజ్ చేసుకున్నాడని, రెండు పైసల వడ్డీ అని ఒక పత్రంపై, 3 పైసల వడ్డీ అని మరో పత్రం పై సంతకాలు చేయించుకున్నాడని, తీసుకున్న అప్పులో 2.64 లక్షలు క్రమం తప్పకుండా 2 సంవత్సరాల పాటు చెల్లించానని, కరోనా లాక్డౌన్ కారణంగా తన ఇద్దరు కుమారులు ఏ పని చేయలేని పరిస్థితి ఉండటంతో, అప్పు కట్టడం కష్ట తరంగా మారిందన్నారు. అప్పు కట్టాలని రమేశ్ ఇంటికి వచ్చి ఇబ్బందులు పెట్టడం, నానా హంగామా చేసి పరువు తీయడంతో, మానసిక క్షోభతో లాక్డౌన్ లో అప్పు ఎలా తీర్చాలనే వ్యథ తో తన పెద్ద కుమారుడు వేణు గుండెపోటు తో గత సంవత్సరం మృతి చెందాడని కన్నీరు మున్నీరైంది. కొడుకును పొగుట్టుకున్న బాధలో ఉన్నప్పటికీ ఏక కాలంలో 3 పైసల వడ్డీతో సహా తీసుకున్న అప్పు కట్టాలని విస్తర్ అనే ఫైనాన్స్ సంస్థకు తీసుకెళ్లి, అప్పు ఇప్పించి నా బాకీ తీర్చుకుం టానని, అమాయకమైన నా భర్తను నమ్మించి చెక్కులు తీసుకొని చెక్ బౌన్స్ కేసులు వేస్తూ తమ కుటుంబాన్ని రమేశ్, తిరుపతి రెడ్డి అనే ఇద్దరు కలిసి మానసిక వేధింపులకు గురి చేస్తున్నారని వీరి నుండి తమకు విముక్తి కల్పించాలని సిపి ని బాధితురాలు మధురమ్మ కోరారు. దశల వారిగా తాము అప్పు కట్టుతామన్న వినడం లేదని, ఏక కాలంలో కట్టకుంటే నీ ఇంటిని స్వాధీనం చేసుకుంటామని బెదిరింపులకు దిగుతూ వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేసింది. వడ్డీ వ్యాపారులైన రమేశ్, తిరుపతి రెడ్డిలు ఇద్దరి బారిన పడి కొందరు ఆత్మహత్య చేసుకుని, ఇండ్లు అమ్ముకొని వీరు చెప్పినన్ని డబ్బులను ముక్కుపిండి వసూలు చేశారని ఆరోపించారు. వీరిద్దరి బారినుండి తమ కుటుంబాన్ని కాపాడి న్యాయం చేయాలని సిపి కి వేడు కున్నారు. ప్రభుత్వం అక్రమ వడ్డీ వ్యాపారం చేస్తు బెదిరింపులు దిగుతున్న వారిని గుర్తుంచాలని, బలవంతపు వసూళ్లు చేస్తూ, ఆత్మహత్యలు చేసుకునేలా ప్రేరేపించే వడ్డీ వ్యాపారులపై పోలీసులు ఉక్కు పాదం మోపాలని, ఇకనైనా వడ్డీ వ్యాపా రులపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.





# అక్రమంగా వెంచర్లకు తరలిస్తున్న మట్టి - పట్టించుకోని అధికారులు

**హుస్నాబాద్ మార్చి 26 (ప్రజామంటలు):** హుస్నాబాద్ పట్టణంలో అక్రమంగా నిర్మిస్తున్న వివిధ వెంచర్లకు మట్టిని తరలిస్తున్న ఘటన స్థానికంగా చోటు చేసుకుంది. అనుమతి లేని వెంచర్లకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండలతో విచ్చల విడిగా మట్టిని అక్రమంగా తరలిస్తున్నారు. పొతారం (ఎస్) గుట్టకు సుమారుగా 30 ట్రాక్టర్లతో మట్టిని ఎదేచ్ఛగా తరలిస్తున్నారు. యదేచ్ఛగా కొనసాగుతున్న ఈ అక్రమ మట్టి దందాపై ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తవుతున్నాయి. నిబంధనలకు వ్యతిరేకంగా మట్టిని తరలించ కూడదని ట్రాక్టర్ యాజమాన్యాలకు తెలిసి కూడా ఈ విధంగా వ్యవహరిస్తున్నారు. ఈప్పటికైనా ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని ఈ అక్రమ మట్టి తరలింపు చర్యకు అడ్డుకట్ట వేయాలని ప్రజలు కోరుతున్నారు.

# నిఘా నేత్రాల నిర్వహణలో ప్రజా ప్రతినిధుల అలసత్వం

కొహేడ మార్చి 26 (ప్రజామంటలు) : హుస్నాబాద్ నియోజకవర్గంలోని కొహేడ మండలం లోని మైసంపల్లి గ్రామంలో నిఘా నేత్రాల పర్యవేక్షణ లోపం కొట్టొచ్చినట్టు కనిపిస్తుంది. దీని కారణంగా గ్రామ మాజీ సర్పంచ్ అయిన గోలీ లచ్చవ్వ ఇంటిలో దొంగల చోరీ జరగటం గమనార్హం. ఇదిలా






ఉంటే ఈ నిఘా నేత్రాలు పని చేయక కనీసం 6 నెలలు గడుస్తున్నా స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిదులు పట్టించుకోవడం లేదని ప్రజల నుండి వ్యతిరేకత వ్యక్తం అవుతుంది. గ్రామంలో నిఘా నేత్రాల నిర్వహణ కోసం గ్రామ ప్రజలు చందాలు వేసుకుని ఏర్పాటుచేయడం జరిగింది. ఈ నిఘా నేత్రాల గూర్చి గ్రామ సభలో చర్చకు రాకపోవడం పోగా గ్రామ సభలు నిర్వహించక కనీసం కొన్ని నెలలు గడుస్తున్నాయని స్థానిక ప్రజలు తెలుపుతున్నారు. వెంటనే గ్రామంన్ని నిఘా నేత్రలా అధీనంలోకి తీసుకు రావాలని, ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని గ్రామస్థులు వేడుకుంటున్నారు.

# భూమివిషయంలో ఇరువర్గాల గొడవ


**సైదాపూర్ మార్చి 26 (ప్రజామంటలు):** మండలంలోని ఎలబోతారం గ్రామానికి చెందిన గోపురవేణి మొండయ్య అను వ్యక్తి అదే గ్రామానికి చెందిన కుక్కల రాజయ్య, కుక్కల స్వరూప, కుక్కల శ్రీనివాస్, కుక్కల శ్రీకాంత్ లు ఓ భూమి విషయంలో మొండయ్యతో గొడవపడ్డారు. శుక్రవారం రాత్రి 8 గంటలకు ఇంట్లోకి అక్రమంగా ప్రవేశించి ఇంట్లో నుంచి బయటికి వెళ్లకుండా ఇంటిముందు తుమ్మ మొద్దు మరియు ముళ్ల కంపలు వేసి మీమ్మల్ని ఎప్పటికైనా చంపుతానని గొడ్డలి మరియు కారంపొడి పట్టుకొని ఇంటి ముందు తిరుగుతూ వారిని బెదిరించి సంఘటన స్థానికంగా సంచలనం సృష్టించింది. అనంతరం పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సైచల్లా మధుకర్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ శిఖం భూముల కబ్జా మరియు అక్రమ నిర్మాణలు

**తిమ్మాపూర్ మార్చి26 (ప్రజామంటలు):** మానకొండూర్ నియోజకవర్గం తిమ్మాపూర్ మండలం తిమ్మాపూర్ గ్రామ రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ శిఖం భూములు సర్వే నెం 447లో 19-09 ఎకరాలు. సర్వే నెం 287లో 10-37ఎకరాలు. సర్వే నెం 15లో 4-14ఎకరాల భూమిని అధికార పార్టీ నాయకులు భూములను ఆక్రమించి ఎలాంటి పంచాయతీ అనుమతి లేకుండా నిర్మాణాలు చేపట్టి ప్రభుత్వ నిధులతో మట్టి పోసి సీసీ రోడ్స్ నిర్మాణం చేసి అమాయక ప్రజలకు అమ్మి మోసం చేస్తున్నారు కావున అట్టి భూమిని సర్వే జరిపించి అందులో చేపట్టిన నిర్మాణాలను తొలగించి కబ్జాదారుల నుండి భూమిని కాపాడి వారిపై జిల్లా కలెక్టర్ , రెవెన్యూ శాఖ మండల తహసీల్దార్ చర్యలు తీసుకొని నిర్మాణ భూములు కొనుక్కున్న అమాయక ప్రజల డబ్బులు తిరిగి వాళ్లకు ఇప్పివ్వాలి అని ప్రజలు కోరుతున్నారు.

# లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కల పంపిణీ

**తిమ్మాపూర్ మార్చి26 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రానికి చెందిన దుండే శ్రీనివాస్, దుండే దశరథం కి మంజూరు



అయినా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కలను అందించిన తెలంగాణ రాష్ట్ర ఇఫ్కో డైరెక్టర్ కేతిరెడ్డి రెడ్డి.
ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు వడ్ల కొండ అనిల్, నాయకులు గంకిడి పాపిరెడ్డి, సత్యనారాయణ రెడ్డి, వేల్పుల మల్లయ్య యాదవ్, బొర్రా రవి, ఇతర నాయకులు పాల్గొన్నారు.




## రాష్ట్ర రైతు సంఘం జిల్లా అధ్యక్షులుగా బోయిని పటేల్

### - జిల్లా కార్యదర్శిగా బండ రాజిరెడ్డి ఎన్నిక

**కరీంనగర్ మార్చి 26 (ప్రజామంటలు):** తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం (ఏఐకేఎస్) కరీంనగర్ జిల్లా 19వ మహాసభ స్థానిక బద్దం ఎల్లారెడ్డి భవన్ లో జరిగిందని మహాసభలో నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగిందని ఏఐకేఎస్ జాతీయ కౌన్సిల్ సభ్యులు పోనగంటి కేదారి తెలిపారు. జిల్లా అధ్యక్షులుగా బోయిని పటేల్, జిల్లా ఉపాధ్యక్షులుగా పున్నం కనకయ్య, నవాబుపేట రాజయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా బండ రాజిరెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిగా పైడిపల్లి రాజు, కార్యవర్గ సభ్యులుగా కాంతాల తిరుపతి రెడ్డి, జను మల్లేశం, కలకుంట్ల రామారావు, జి.రవీందర్ రెడ్డి, మానేటి మౌనిక, లంబు రాంరెడ్డి లు ఎన్నికైనారని కేదారి ప్రకటించారు.



కరీంనగర్ పట్టణం 43వ డివిజన్లో నెహ్రూ విగ్రహ ఏర్పాటుకు స్థలం, వెండింగ్ జోన్ పనులను పరిశీలన చేసిన నగర మేయర్ యాదగిరి సునీల్ రావు, నగరపాలక సంస్థ కమిషనర్ సేవ ఇస్లావత్, కార్పొరేటర్ సరిల్ల ప్రసాద్.



కరీంనగర్ పట్టణం 34వ డివిజన్‌లో గోదాం గడ్డ దోబీఘాట్‌లో అత్యాధునికమైన దోబీ ఘాట్ నిర్మాణానికి స్థల పరిశీలనలో పాల్గొన్న నగర మేయర్ యాదగిరి రావు, నగరపాలక సంస్థ కమిషనర్ సేవా ఇస్లావత్, డివిజన్ కార్పొరేటర్ షకీరా అజీమ్, బర్కత్ అలీ, మరియు రజక సంఘం సభ్యులు

### ఎస్.కే.ఎల్.ఎన్.ఆర్. బిఈడి కళాశాలలో

## పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు

**జగిత్యాల మార్చి 26 (ప్రజామంటలు):** శ్రీ కాసుగంటి లక్ష్మి నరసింహా రావు బి.ఈడి కళాశాలలో శనివారం పోటీ పరీక్షలపై అవగాహన సదస్సు



నిర్వహించారు. కార్యక్రమం కు ముఖ్యఅతిథి గా జిల్లా గ్రంథాలయ చైర్మన్ డా. చంద్ర శేఖర్ గౌడ్ పాల్గొని మాట్లాడుతూ.... రాబోయే పోటీ పరీక్షలు దృష్టి యందుంచుకొని అన్ని గ్రూపులకు సంబంధించిన తెలుగు, ఇంగ్లీష్ పోటీ పరీక్షల పుస్తకాలు గ్రంథాలయం లో అందుబాటులో ఉన్నాయని వాటిని ఉద్యోగార్థులు సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు పొందాలని అన్నారు. ఇటీవల జిల్లా కలెక్టర్ జిల్లా గ్రంథాలయం సందర్శించి పుస్తకాలు పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారని అన్నారు. ఉద్యోగార్థులు తప్పక గ్రంథాలయం సందర్శించి ఆన్ లైన్ పరీక్షలకు సిద్ధం కావడానికి కంప్యూటర్‌లు సైతం అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండంట్ ఎం.వి. నర్సింహారెడ్డి, ప్రిన్సిపాల్ హరఓమ్ ప్రసాద్, అధ్యాపక బృందం తిరుపతి, అశోక్, వేణుగోపాల్, రాజేంద్ర శర్మ, రవీందర్, సాహితీ, వనిత, లక్ష్మి చాత్రోపాధ్యాయులు పాల్గొన్నారు.



వేసవి కాలం సందర్భంగా జగిత్యాల పట్టణంలోని వార్డుల్లో హరితహారం కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కలకు నీరుపొసే పనులను తనిఖీ చేసిన మున్సిపల్ చైర్పర్సన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. మొక్కలు ఎండిపోకుండా 10 నీటి ట్యాంకర్లను ఎంగేజ్ చేసుకుని పట్టణంలోని అన్ని వార్డుల్లో చెట్లకు నీరు పోయిస్తున్నామన్నారు.

## సింగం ఇంద్రసేన జ్ఞాపకార్థం అన్నదానం

జనగామలో రాజరాజేశ్వరి అనాధాశ్రమంలో సింగం ఇంద్రసేన జ్ఞాపకార్థం



అన్నదానం చేసిన మామయ్య అత్తమ్మ గుని శెట్టి రాజలింగం, అండాలు దంపతులు. పాల్గొన్న అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మంతెన మణికుమార్, ముఖ్య సలహాదారుడు భీమ్ రాజు, ఫౌండేషన్ టీం బింగి నరసింహులు, పల్ల కమల్, తాడూరి సంతోష్ రాజు, గుని శెట్టి శివకుమార్ తదితరులు

# 28, 29 న కరీంనగర్ పట్టణ ఆటో, ట్రాలీ, క్యాబ్ బంద్

**కరీంనగర్ మార్చి 26 (ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణంలో ఆటో, ట్రాలీ, క్యాబ్ అడ్డాల వద్ద 28, 29 జరిగే దేశవ్యాప్త సమ్మె కరపత్రాలు పంపిణీ, పోస్టర్, ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా పబ్లిక్ ప్రైవేటు రోడ్ ట్రాన్స్పోర్ట్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు పున్నం రవి మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ కార్మిక ప్రజావ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని కోరారు, ఐదు




రాష్ట్రాల ఎన్నికలు పూర్తి అవగానే, బిజెపి ప్రభుత్వం మూడు రోజుల వ్యవధి లో నాలుగు సార్లు పెట్రోల్ పై, 89 పైసలు, డీజిల్ పై, 86 పైసలు పెంచిందని మొత్తం కలుపుకొని నాలుగు రూపాయలు పెంచిందని, ఈ పెంపుతో నిత్యవసర వస్తువులు అమాంతం పెరుగుతాయని, ఆందోళన వ్యక్తం చేశారు.

అట్లాగే గ్యాస్ ధర 50 రూపాయలు పెంచి సామాన్యుడి నడ్డి విరిచింది అని మండిపడ్డారు. రష్యా , ఉక్రెయిన్ మధ్య యుద్ధం కారణంగానే చమురు ధరలు విపరీతంగా పెరుగుతున్నాయని, ఆయిల్ కంపెనీలు కుంటి సాకులు చెబుతున్నాయని మండిపడ్డారు, కోవిడ్, మహమ్మారి సమయంలో లాక్డౌన్, పరిమితులు విధించిన కారణంగా డ్రైవర్లు తమ సంపాదన కోల్పోయి, తమ కుటుంబాలను పోషించు కోవడానికి అనేక కష్టాలు పడుతున్నారు, ఆంధ్రప్రదేశ్లో లో ఆటో డ్రైవర్లకు 10,వేల రూపాయలు ఇస్తున్నట్లుగా, తెలంగాణ ప్రభుత్వం కూడా ఆటో డ్రైవర్లు 10,వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మోటారు వాహనాల (సవరణ) చట్టం మరియు ఉబర్, ఓలా, వంటి బడా బహుళ జాతి అగ్రిగేటర్ కంపెనీలను ప్రోత్సహించే విధానాలు, నయా ఉదారవాద విధానాల లో భాగంగా ఉన్నాయి, ఇవి కార్మికులు మరియు చిన్న స్వయం ఉపాధి పొందుతున్న ఆటో, టాక్సీ యజమానులు, డ్రైవర్లు నష్టం చేసి బడా కార్పొరేట్లకు లాభాలను పెంచడానికి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు చెలికాని శ్రీనివాస్, కూమార్, ఎం.డి హుస్సేన్, రమేష్, పూర్ణ చందర్, ఏ.దేవేందర్ రెడ్డి, కె. శ్రీకాంత్ రెడ్డి, ఎం, వెంకటేష్, నరేందర్, లింగమూర్తి, శ్రీనివాస్, సంపత్, ఎండి మహమ్మద్, లింగయ్య, రాజు, కోటి, సలీం,శంకర్, షబ్బీర్ ఖాన్ పాల్గొన్నారు.

# విద్యార్థులు సామాజిక విలువలను అలవర్చుకోవాలి

### లా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ప్రొఫెసర్ వై. పద్మజ రాణి

**హనుమకొండ మార్చ్ 26 (ప్రజామంటలు):** కాకతీయ యూనివర్సిటీ లా కళాశాల జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్)




ఆధ్వర్యంలో రక్త దానం చేయండి ప్రజల ప్రాణాలు కాపాడాలనే నినాదంతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు ప్రోగ్రామ్ ఆఫీసర్ హరిప్రసాద్ అధ్యక్షతన అనేక అంశాల పట్ల క్విజ్ పోటీలు నిర్వహించారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, మంచి ప్రవర్తన తోటి సమాజ అభివృద్ధిలో నిరంతరం భాగస్వాములు కావాలని విద్యార్థులకు తెలిపారు. విద్యార్థులు నిరంతరం మంచి పౌష్టికాహారం తీసుకొని వ్యాయామం చేయాలని తెలిపారు. దీని వలన విద్యార్థులు శారీరకంగా మానసికంగా దృఢత్వం ఉంటారని, దీనివలన ఆపదలో ఉన్నవారికి రక్తదానం చేయడం వలన వారికి ప్రాణదాత అవుతారని చెప్పారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, విద్యార్థులు సామాజిక విలువలు నేర్చుకున్న అప్పుడే నిజజీవితంలో అభివృద్ధి సాధిస్తారని వారు అన్నారు. విద్యార్థులు సామాజిక కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయ మని కొనియాడారు. ఈ ర్యాలీలో బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ నిమ్మ సుదర్శన్, హాస్టల్ జాయింట్ డైరెక్టర్ ఎం శ్రీనివాస్, అధ్యాపక బృందం ప్రభాకర్, ప్రసన్న, సుజాత, చంద్రమౌళి, చల్లా శ్రీనివాస్, లక్ష్మణ్, వేదశ్రీ, పద్మజ రాణి, విద్యార్థులు కృష్ణ, తిరుపతి, గణేష్, ప్రశాంత్, చారి, పండు, శివ, అజయ్, సందీప్ విద్యార్థినిలు సత్య, రమ్య, సింధు, ప్రవళిక, కావ్య లతో పాటు వంద మంది విద్యార్థులు ర్యాలీలో పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సమ్మెతో పి.ఎం. మోడి దిగి రావాలి

### మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి

**జనగామ మార్చి 26 (ప్రజామంటలు):** 28, 29 తేదీలలో జరుగు దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెతో పిఎం మోడి దిగి రావాలని జనగామ ఎమ్మెల్యే, ఏఐటీయూసీ జిల్లా గౌరవాధ్యక్షులు సి. హెచ్. రాజారెడ్డి అన్నారు. శనివారం జనగామ ఆకుల పెంటయ్య స్మారక




భవన్‌లో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన జిల్లా సమితి సమావేశంలో ముఖ్య అతిథిగా అయన పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ కార్మికుల రక్షణ, దేశ భవిత భద్రంగా ఉండాలంటే దేశ మోడీ గద్దె దిగాలని, అప్పుడే దేశం బాగుపడుతుందని అన్నారు. పరాధీన భారత్ గా మారకముందే రైతులు, కార్మికులు కళ్లు తెరవాలని, మోడీ శతకోటీశ్వలకు ప్రజల ఆస్తిని దేశ సంపద దోచిపెట్టే లక్ష్యంతో ప్రభుత్వ రంగ సంస్థలు, బొగ్గు గనులు, రోడ్లు, రైల్వేలు, టెలిఫోన్, ఇన్సూరెన్స్, విమానాశ్రయాలు, మైనింగ్స్, ఫోర్టులు, ఉక్కు లాంటివి దీర్ఘకాల లీజ్ లకు ఇవ్వడం, అమ్మడం లాంటి చర్యలతో దేశాన్ని కార్పొరేట్ శక్తుల చేతుల్లో పెట్టదాని కార్మిక వర్గం సంఘటిత శక్తిగా ఎదుర్కొనేందుకు మార్చి28,29 తేదిల్లో జరిగే సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 28 తేదీన జనగామ రైల్వే స్టేషన్ నుండి ఉదయం 11 గంటలకు జరుగు భారీ కార్మిక ప్రదర్శన లో ఏఐటీయూసీ, సీఐటీయూ, టీఆర్ఎస్ కార్మిక విభాగం, ఇతర కార్మిక ఉద్యోగ సంఘాల భారీ ర్యాలీ బయలు దేరి ప్రెస్టన్ గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందని రాజారెడ్డి తెలిపారు. ఈ సమావేశములో కెమిడి మల్లయ్య, మోటె శ్రీశైలం,చమకూర యాకుబ్, ఆది సాయన్న, జి.రాజు, యాదగిరి, గొట్టేటి రాజు, దాయా నగేష్, బుడిగే విరస్వామి సొప్పరి సోమయ్య,మరికుక్కుల సాయిలు, తిప్పర బొయిన రాజు,సిద్ధులు, జాయ యాదగిరి పాల్గొన్నారు.

# పోషణ అభియాన్‌తో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలి

**జనగామ మార్చి 26 (ప్రజామంటలు):** పోషన్ అభియాన్ తో ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించేందుకు గర్భిణీ స్త్రీల తో పాటు పిల్లలకు పౌష్టికాహారం అందే విధంగా చర్యలు



తీసుకోవాలని జిల్లా కలెక్టర్ శివలింగయ్య ఆదేశించారు. శనివారం కలెక్టర్ కార్యాలయం లో "తెలంగాణ పోషణ పక్షం మార్చి -2022 " జిల్లాస్థాయి లో మూడు విడతలుగా మార్చి 21 నుండి ఏప్రిల్ 4వ తేదీ వరకు చేపట్టిన కార్యాచరణ ప్రణాళికను జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టర్ సమీక్షించారు. అంగన్వాడీ కేంద్రాలను ఉదయం 9 గంటల లోపు సూపర్వైజర్లు నిరంతరం తనిఖీలు చేయాలని గర్భిణీ స్త్రీల ఆరోగ్య స్థితిగతులను వైద్య అధికారులకు తెలియజేయాలని 6 సంవత్సరాల లోపు చిన్నారులకు ఎత్తు బరువు నిరంతరంగా పరిశీలిస్తూ పౌష్టికాహారం లోపం లేకుండా చర్యలు తీసుకుంటూ నివేదికలు అందించాలన్నారు. అదేవిధంగా ఆర్ బి ఎస్ కె డాక్టర్లు వైద్య పరీక్షలు చేయాలని గర్భిణీ స్త్రీలు, పిల్లలు, కిశోర బాలికలలు ఎనీమియా కు గురికాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. వైద్యాధికారులు గ్రామాల్లో పర్యటించి అంగన్వాడి కేంద్రాలను పర్యవేక్షించినప్పుడు, పాఠశాలల్లో విద్యార్థులను పరీక్షించినప్పుడు ప్రతి ఒక్క విద్యార్థి సమాచారం నివేదిక రూపొందించి పాఠశాలల ప్రధానోపాధ్యాయు లకు అందజేయాలన్నారు. గర్భిణీ స్త్రీలకు శ్రీమంతం వంటి కార్యక్రమాలు బారసాల, అన్నప్రాసన వంటి కార్యక్రమాలను వైభవంగా జరిపించాలని ప్రజాప్రతినిధులను పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పోషణ అభియాన్ సమావేశంలో జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ దివ్యాంగుల సంక్షేమ వయో వృద్ధుల సంక్షేమ శాఖ అధికారి జయంతి, జిల్లా పౌరసరఫరాల అధికారిణి రోజా రాణి జిల్లా విద్యాశాఖ అధికారి రాము, పంచాయతీ అధికారి రంగాచారి, మిషన్ భగీరథ అధికారి రాజేంద్ర కుమార్, వైద్యాధికారి మహేందర్, జిల్లా పోషణ అభియాన్ కోఆర్డినేటర్ రాజశేఖర్ రెడ్డి ఐసిడిఎస్ సిడిపిఓలు ఫ్లోరెన్స్ రమాదేవి అంగన్వాడి సూపర్వైజర్లు, హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

# బొలెరో వాహనం ఢీకొని సుద్దపెల్లి గ్రామవాసి మృతి

**జగిత్యాల క్రైమ్ మార్చి 26 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా పెగడపల్లి మండలం సుద్దపెల్లి గ్రామానికి చెందిన కొత్తకొండ నాగరాజు తన తండ్రికి ఆపరేషన్ నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ లో గత వారం చేర్పించగా శనివారం చేయవలసి ఉండగా బయట ఖర్చుల నిమిత్తం సుద్దపెల్లి నుండి డబ్బులు తీసుకొని స్కూటీ పై జగిత్యాలకు వస్తుండగా జగిత్యాల లోని హరిశ్చంద్ర స్మశాన వాటిక వద్ద బొలెరో వాహనం ఢీ కొట్టగా తల పగిలి అక్కడికక్కడే మరణించారు.



మృతుని గత ఆరు నెలల క్రితం వివాహం జరిగింది. ఒక్కగానొక్క కొడుకు తమ ముందే చనిపోవడం వల్ల తల్లి తండ్రులు, కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. బొలెరో వాహనం నడుపుతున్న వ్యక్తి, వాహనం కోరుట్ల కు చెందినట్లు తెలియ వచ్చింది. తండ్రి ఫిర్యాదు మేరకు జగిత్యాల పట్టణ ఎస్.ఐ. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



జగిత్యాల పట్టణంలోని 21వ వార్డులో సిసి డ్రైనేజి పనులను ప్రారంభించిన మున్సిపల్ చైర్పరన్ డా. భోగ శ్రావణి ప్రవీణ్. వెంట స్థానిక కౌన్సిలర్ అల్లే గంగసాగర్, కౌన్సిలర్లు వొద్ది శ్రీలత రామ్మోహన్, దాసరి లావణ్య ప్రవీణ్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు



జగిత్యాల పట్టణంలోని 15వ వార్డు శంకులపల్లెలో మిషన్ భగీరథ పైపులైన్ ఇంటర్ కనెక్షన్ పనులను ఆకస్మిక తనిఖీ చేసిన మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి. మిషన్ భగీరథ పనులను వెంటనే పూర్తి చేసి వార్డుల్లో ఇంటర్ కనెక్షన్లు ఇచ్చి ప్రజలకు త్రాగునీటి సమస్యలు లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వెంట కౌన్సిలర్ తోట మల్లికార్జున్ ఉన్నారు.



జగిత్యాల పట్టణ 14వ వార్డులో స్మశానవాటిక వద్ద జరుగుతున్న కల్వర్టు అభివృద్ధి పనులను తనిఖీ చేసిన మున్సిపల్ ఛైర్పర్సన్ డా. భోగ శ్రావణి. పనులలో జాప్యం లేకుండా త్వరగతిన పూర్తి చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలని ఆదేశం. వెంట ఉన్న స్థానిక కౌన్సిలర్ కూతురు పద్మ, నాయకులు కూతురు శేఖర్, డి.ఈ రాజేశ్వర్ మున్సిపల్ సిబ్బంది

## యాసంగి ధాన్యాన్ని కొనేదాకా కొట్లాడుదాం

**కథలాపూర్ మార్చి 26 (ప్రజామంటలు):** యాసంగి వరి ధాన్యాన్ని కొనేదాక కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపై కొట్లాడుదామని మండల కేంద్రంతోపాటు తాండ్రియాల, పోసానిపేట్, చింతకుంట, కలికోట, పెగ్గెర్ల, తకళ్ళపెల్లితో పాటు వివిధ గ్రామా పంచాయతీల్లో కేంద్ర ప్రభుత్వం



యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయాలని శనివారం ప్రజలు, రైతులు ఏకగ్రీవంగా తీర్మానాలు చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.... వరి పంట పండించడంలో మొదటి స్థానం దక్కించుకున్న ఘనత రాష్ట్రానికి దక్కిందన్నారు. తెలంగాణలో పండిన ప్రతి గింజను కేంద్రం కొనాలని లేకుంటే బిజెపిని బొంద పెడతామని హెచ్చరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కంటె నీరజ సత్య నారాయణ, ఏ.ఎం.సి. చైర్మన్ వర్ధినేని నాగేశ్వర్ రావు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఎంపీటీసీ లు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## కొత్తపల్లిలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం

**కరీంనగర్ రూరల్, మార్చి 26 (ప్రజామంటలు):** కరీంనగర్ రూరల్ కొత్తపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సర్వసభ్య సమావేశం అధ్యక్షురాలు పిల్లి శ్రీలత మహేష్ అధ్యక్షతన నిర్వహించగా కేంద్ర ప్రభుత్వం యాసంగి వరి ధాన్యం కొనుగోలు చేయాలని సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాన్ని ఆమోదిస్తూ తీర్మానం ప్రతులను ప్రధానమంత్రి




నరేంద్ర మోడీ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి పీయూష్ గోయెల్ మరియు ముఖ్యమంత్రి కె.చంద్రశేఖరరావుకు పంపించడం జరుగుతుందని ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ తెలిపారు.

## పాఠశాల తనిఖీ చేసిన జిల్లా పరిషత్ సీఈఓ

**జనగామ మార్చి 26 (ప్రజామంటలు):** మన ఊరు మన బడి కార్య క్రమంలో భాగంగా జిల్లా పరిషత్ సీఈఓ విజయలక్ష్మి వెంకిర్యాల



ప్రాథమిక పాఠశాల ప్రణాళిక ప్రకారం ప్రధానాంశాలను స్వయంగా పరిశీలించి గ్రామ పంచాయతీ తీర్మానం చేసి పంపాలని ఆదేశించారు. పాఠశాల అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావాలని సర్పంచ్, విద్యాకమిటి చైర్మన్, సభ్యులు ముందుండి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్ మాస్టర్ దూడల రమేష్, సర్పంచ్ కీర్తి లక్ష్మి నర్సయ్య, పంచాయతీ కార్యదర్శి దివ్యా రెడ్డి, ఉపాధ్యాయులు నల్లా లలిత, బి. భాగ్య లక్ష్మి, బి. విద్యారాణి, సిహెచ్. జగదాంబ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ చార్జీలను తగ్గించాలి

**కరీంనగర్ రూరల్ మార్చి 26 (ప్రజామంటలు):** మానకొండూర్ నియోజకవర్గంతిమ్మాపూర్ మండలం అల్గునూర్ చౌరస్తాలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్ డీజిల్ గ్యాస్ విద్యుత్ చార్జీలను వెంటనే తీసుకొస్తున్నామని గొప్పలు చెప్పిన బిజెపి ప్రభుత్వం ఇప్పుడు ఏమైందని ప్రశ్నించారు. విద్యుత్ సంస్థలకు కరెంటు బకాయిలు చెల్లించలేక రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ చార్జీలు పెంచి సామాన్య ప్రజలపై భారం వేయడం సరికాదు, వెంటనే పెంచిన ఛార్జిలు తగ్గించాలన్నారు. కేంద్ర, రాష్ట్ర



తగ్గించాలని డిమాండ్ చేస్తూ అలుగునూర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా డా.కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల అయిపోయిన తర్వాత ఇలా ధరలు పెంచడం సరైనది కాదని, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సిలిండర్ ధర 400 రూపాయలు ఉంటే ఇప్పుడు బిజెపి ప్రభుత్వం 1050 రూ.లు సిలిండర్ ధర పెంచి సామాన్య ప్రజలపై భారం మోపి సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం రష్యా నుండి చమురు ధర తక్కువ ధరకు ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్, విద్యుత్ ఛార్జిలు తగ్గించే వరకు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆందోళనలు ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కర్ర సత్యప్రసన్న రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎస్.ఎల్ గౌడ్, కొమ్మెర రవీందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు మోరపల్లి రమణారెడ్డి, నందగిరి రవీంద్ర చారీ, గోపగోని బస్వయ్య, చిట్కూరి అనంతరెడ్డి, పసుల వెంకట్, నియోజకవర్గ యూత్ అధ్యక్షులు అంతగిరి వినయ్ కుమార్, ఎంపీటీసీలు, జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కృష్ణమాచార్య సిద్ధాంతికి ఉగాది ప్రతిభా పురస్కారం

**జనగామ మార్చి 28 (ప్రజామంటలు):** జనగామ బానాపురం శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం ప్రధాన అర్చకులు, యాదాద్రి దేవస్థానం, జియర్ ట్రస్ట్ ఆస్థాన సిద్ధాంతి తిరుమల నల్లాన్ చక్రవర్తుల సంపత్




కుమార కృష్ణమాచార్య సిద్ధాంతి నీ శనివారమునాడు సన్మానించారు. హైదరాబాద్ బిర్లా ప్లానిటోరియం హాల్ లో ఆల్ ఇండియా వర్కింగ్ జర్నలిస్ట్స్ అసోసియేషన్, కె.కె.ఆర్. బ్రాడ్కాస్టింగ్ మీడియా హౌస్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పురస్కారాల ప్రదానోత్సవం లో ముఖ్య అతిథి గా పాల్గొన్న హర్యాన రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ శాలువా జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధాంతి ప్రతిభా పాటవాలను గర్తు చేస్తూ నిర్వాహకులు ఆయనను సభకు పరిచయం చేసారు. కేకేఆర్ అధినేత డా. కే. కోటేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్రానికి చెందిన దిగ్గజాలైన ప్రముఖులు ఎస్ వెంకటనారాయణ, ఎన్. బి. సుదర్శన్ ఆచార్య, రవీంద్ర కుమార్, గోరేటి వెంకన్న, ఆచార్య డా. జి. స్వర్ణలత, డా. చల్లా గీత, దైవజ్ఞ శర్మ, గంప నాగేశ్వర రావు, ఆచార్య కసిరెడ్డి వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొని సిందాంతిని అభినందించారు. జనగామ సిద్ధాంతి గారికి రాష్ట్ర స్థాయి ఉత్తమ ఉగాది పురస్కారం లభించడం పట్ల ఈ ప్రాంతానికి చెందిన అనేక మంది ప్రముఖులు, అభిమానులు, దేవాలయ కమిటి సభ్యులు, వికాస తరంగిణి సభ్యులు, సిద్ధాంతి జన్మస్థలం కోలుకొండ గ్రామానికి చెందిన ప్రముఖులు శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రతి గ్రామంలో మౌలిక వసతులను కల్పిస్తాం : ఎంపీపీ శ్రీలత మహేష్

**కరీంనగర్ రూరల్, మార్చి 26 (ప్రజామంటలు):** కొత్తపల్లి మండలంలోని కాజిపూర్ చింతకుంట గ్రామాలలో ఈజీఎస్ కింద మంజూరైన సిసి రోడ్డు



పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపల్లి మండల ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ హాజరై సిసి రోడ్డు పనులను ప్రారంభించారు ఖాజీపూర్ లో ఇరవై లక్షలు చింతకుంట లో 30 లక్షలు సి సి రోడ్డు పనులు ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పల్లెలను పట్టుగొమ్మలుగా తీర్చిదిద్దాలని ఒక మంచి ఆశయంతో ఉన్నారని అందుకు అనుగుణంగా గ్రామాల్లో అన్ని సౌకర్యాలను సమకూరుస్తున్నారు అని, ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా మంత్రి గంగుల కమలాకర్ గ్రామాల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి సర్పంచులు ఇల్లేందుల రాజమ్మ మొగిలి మంజుల సమ్మయ్య ఎంపీటీసీలు తిరుపతి నాయక్ పటం శారద, లక్ష్మీనారాయణ, ఉపసర్పంచ్ మంగారాణి, నాయకులు శేఖర్ రావు, శ్రీనివాస్ రెడ్డి, శంకర్ గౌడ్, తిరుపతి వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెలో తెరాస, సీపీఎం, టీడీపీ, ఫార్వర్డ్ బ్లాక్ సంపూర్ణ మద్దతు

**కరీంనగర్, మార్చి 26( ప్రజామంటలు):** కరీంనగర్ ప్రెస్ భవన్ లో అల్ ట్రేడ్ యూనియన్లు నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో తెరాసా



జిల్లా అధ్యక్షుడు జీ.వి. రామ కృష్ణ రావు, సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి, ఫార్వర్డ్ బ్లాక్ రాష్ట్ర నాయకులు తేజ్ దీప్ రెడ్డి, టీడీపీ నేత కల్యడపు అగయ్య పాల్గొని సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలియ చేశారు. సమావేశంలో ముఖ్య అతిథిగా హాజరైన తెరాస జిల్లా అధ్యక్షుడు జి వి రామ కృష్ణ రావు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎల్ఐసి, బ్యాంక్, ఎయిర్ ఇండియా రైల్వేలు రోడ్లు పలు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడాన్ని కెసిఆర్ మొదటి నుండి వ్యతిరేకిస్తున్నాడు. జిల్లా పార్టీ కూడ ఈ విధానాలపై పై పోరాటం చేస్తుంది. కార్మిక వ్యతిరేక విధానాలపై, కార్మిక సంఘాలు చేపట్టిన సమ్మె డిమాండ్లను సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ 28, 29 తేదీల్లో జిల్లా పార్టీ గ్రామస్థాయి నుండి భాగస్వాములమవుతాం అని తెలియజేశారు. జిల్లాలోని పారిశ్రామిక యజమానులు, గ్రానైట్, రైస్మిల్, షాపింగ్ మాల్స్ యజమానులు, కార్మికులు ఈ సమ్మెకు మద్దతు తెలియజేయాలని, కార్మిక వర్గ డిమాండ్ల సాధన కోసం టిఆర్ఎస్ పార్టీ ముందు ఉంటుందని తెలియజేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి మాట్లాడుతూ.... సమ్మె విజయవంతం కోసం సమాయత్త మవుతున్న కార్మిక వర్గానికి విప్లవ అభినందనలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సీపీఎం నిరంతరం కృషి చేస్తుంది. మొండి మోడీ కోసం అన్నీ రాజకీయా పార్టీలు కలిసి రావటం శుభసూచకంగా ఉంది. రాబోయే రోజుల్లో ఐక్య ప్రజా ఉద్యమాలు చేయడానికి సహకారం ఇవ్వాలని కోరారు.

# సిపిఐ ఆధ్వర్యంలో బొమ్మగాని ధర్మబిక్షం 11వ వర్ధంతి

**జనగామ మార్చి 26 (ప్రజామంటలు):** స్వాతంత్ర్య సమరయోదుడు, ప్రజల మనిషి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోదుడు గీత పనివారల ఆశాజ్యోతి అమరజీవి నిస్వార్ధ సేవా పితామహుడు సిపిఐ పార్టీ



కార్యాలయంలో ధర్మబిక్షం 11వ వర్ధంతి జనగామ జిల్లా పార్టీ కార్యాలయం గబ్బెట గోపాల్ రెడ్డి భవన్ లో చేతి వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు.

సిపిఐ జనగామ జిల్లా కార్యదర్శి సి.హెచ్. రాజారెడ్డి ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాల వేసి ఘణంగా నివాళు లర్పించారు. అనం తరం రాజారెడ్డి మాట్లాడుతూ 1922లో 25న సామాన్య కుటుంబంలో జన్మించి తన ఉహ తెలిసి నాటి నుండి స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొని నాటి నిజాం రాజరిక భూస్వాములు, రజాకార్ల వ్యవస్థకు వ్యతిరేకంగా భూమి కోరకు, భుక్తి కొరకు సాగిన పోరాటంలో నిర్విరామంగ ప్రజల కొరకు నిరంతరం పోరాడిన ధర్మబిక్షం సేవలను కొనియాడారు. ప్రతీ కార్యకర్త తనను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, వ్యవసాయ, కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్, పట్టణ కార్యదర్శి సొప్పరి సోమన్న, రాష్ట్ర సమితి సభ్యులు ఆదిసాయన్న, కెమిడి మల్లయ్య, బామ్మకిర యాకుబ్, మోటే శ్రీశైలం, రాజు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

# దేవుళ్ళకు తప్పని డెవలప్‌మెంట్ చార్జీలు

## ఇంతింత కాదయా విద్యుత్తు లీలలు

## డెవ్ లప్ మెంట్ చార్జీల పేరుతో కరెంటు బిల్లుల మోత

**భీమదేవరపల్లి మార్చి 26 (ప్రజామంటలు):** విద్యుత్తు శాఖ తీరుతో దేవుళ్ళే విస్తుపోయారు సామాన్యుడి పరిస్థితి ఏంటో.....? దేవాలయాలను సైతం వదలని డెవలప్ మెంట్ చార్జీలు దేవుళ్లకే కాదు మనుషులకు అర్ధం కాని రీతిలో విద్యుత్తు లీలలు కొనసాగుతున్నాయి. విద్యుత్ సంస్థలు డెవలప్మెంట్ చార్జీల పేరుతో కరెంటు బిల్లుల మోత మోగిస్తున్నాయి. ఏ వినియోగదారునికి ముందస్తు సమాచారం చెప్పకుండా, ఎలాంటి అవగాహన కల్పించకుండా కరెంటు కనెక్టెడ్ లోడ్ పెరిగిందంటూ, మామూలు చార్జీలకు పది రెట్లకు పైగా వసూలు చేస్తున్నారు.

**విద్యుత్తు లీలలు ఇంతింత కాదయా.....**

హనుమకొండ జిల్లాలో భీమదేవరపల్లి మండలం ముత్తారం అతి ప్రాచీన త్రికుటేశ్వర ఆలయంలో డెవలప్మెంట్ చార్జీలు రూ.4248, సెక్యూరిటీ డిపాజిట్ రూ.3600, ఇతరములు కలిపి ఏకంగా రూ.లు 9194 వేశారు. మిగతా వాటిలో రాయితీలు ఉన్నప్పటికీ ఎన్పీడీసీఎల్ పరిధిలో









మాత్రం 100 శాతం వసూలు చేస్తున్నారు. దీంతో కడుపుమండిన జనం సర్కారు తీరును నిరసిస్తూన్నారు

**అర్థం కాని రీతిలో కరెంటు బిల్లు....**

ఇంట్లో వాడే ఎలక్ట్రానిక్ వస్తువుల ఆధారంగా ఎన్ని కిలోవాట్ల కెపాసిటీ కనెక్షన్ కావాలనేది, కరెంట్ కనెక్షన్ తీసుకునేటప్పుడే యూజర్ డిసైడ్ చేసుకోవాలి. ఆ కెపాసిటీ ఆధారంగానే విద్యుత్ సంస్థలు డెవలప్మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్స్ కట్టించుకుని కనెక్షన్ ఇస్తాయి. డొమెస్టిక్ విభాగంలో చాలామంది ఒకటి లేదా రెండు కిలోవాట్ల కెపాసిటీ కనెక్షన్లు తీసుకొని..... ఆ మేరకే డెవలప్మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్స్ చెల్లించాలి. వినియోగదారులకు విద్యుత్ అధికారులు, ఎలాంటి అవగాహన కల్పించలేదు. ఇంట్లో వాడే ఎలక్ట్రానిక్ వస్తువుల సంఖ్య పెరిగినప్పుడు దాంతోపాటే కరెంట్ కనెక్టెడ్ లోడ్ పెరుగుతుంది.

**సాధారణ ప్రజలకే కాదు మేధావులకు అర్థం కాని "వాట్లు"....**

ఒక కిలోవాట్ కెపాసిటీ కనెక్షన్ మాత్రమే ఉండి, అంతకుమించి కరెంట్ వాడినప్పుడు ఆ వినియోగదారుడు రెండు లేదంటే మూడు కిలోవాట్ల కేటగిరీలోకి వస్తున్నాడు. అలా మిగిలిన కిలోవాట్, రెండు కిలో వాట్లకు సంబంధించిన డెవలప్మెంట్ చార్జీలు, సెక్యూరిటీ డిపాజిట్ ను ఈ నెల బిల్లులో కలిపి వేస్తున్నారు. చార్జీలు అప్పుడు, ఇప్పుడు, ప్రస్తుతం డొమెస్టిక్ విభాగంలో ఒక కిలోవాట్ కెపాసిటీకి జీఎస్టీతో కలిపి రూ. 1,400, రెండు కిలోవాట్లకు రూ.లు 2,800. కాగా ఒక కిలోవాట్ కమర్షియల్ కనెక్షన్ కు రూ. 2 వేలు, రెండు కిలోవాట్లకు రూ. 5 వేల చొప్పున విద్యుత్ సంస్థలు డెవలప్మెంట్ చార్జీలు వసూలు చేస్తున్నాయి.

**విద్యుత్తు అధికారుల వింత వాదన....**

ఎక్కువ వాడినందుకే కరెంట్ కనెక్షన్ తీసుకున్నప్పుడు ఉన్న లోడ్ కంటే ఇప్పుడు వాడుతున్న లోడ్ ఎక్కువగా ఉన్నట్లు తేలితే నోటీసు ఇచ్చి చార్జీలు వసూలు చేస్తున్నాం. కిలోవాట్ ను బట్టి డెవలప్మెంట్ చార్జీలు ఉంటాయని చెబుతున్నారు అసలు నోటీసులు ఏ ఒక్కరికైనా పంపారా? బిల్లు చూసి షాక్ తిన్న వినియోగదారుల పరిస్థితులు దేవుడికే చెబుదామనుకుంటే ఆ దేవుడికి కూడా ఈ డెవెలప్ మెంట్ చార్జీలు అర్థం కాని పరిస్థితి నెలకొంది.

**అయోమయంలో కరెంట్ బిల్....**

ములుకనూర్ గ్రామమునకు చెందిన రాజు, కరుణాకర్ ల పరిస్థితి వారికి నెలకు వచ్చే బిల్లు 300, 500 ల లోపు. కానీ డెవలప్ మెంట్, సెక్యూరిటీ చార్జీల పేరుతో రూ. 3232, 4848 గా బిల్లులు వచ్చాయి. ఇవి కేవలం ఇద్దరి ఏతలు మాత్రమే.....చాలా మంది పరిస్థితి ఈ కోతల ద్వారా కుదేలయింది.

# కురుమ యువత ఆధ్వర్యంలో సాంబశివుని వర్ధంతి

**కరీంనగర్ మార్చి 26 ( ప్రజామంటలు):** కరీంనగర్ పట్టణం తెలంగాణ చౌరస్తాలో తెలంగాణ ఉద్యమకారుడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మావోయిస్టు పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి, తెరాస పార్టీ పోలిట్ బ్యూరో సభ్యులు కనుపూరి అయిలయ్య ఏ సాంబ శివుడు 11 వ వర్ధంతి కురుమ యువత ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కురుమ యువత జిల్లా అధ్యక్షుడు కర్రె అనిల్ కుమార్ మాట్లాడుతూ సాంబశివుడు కురుమ కులంలో జన్మించి పేద, బడుగు బలహీనర్గాల అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కర్రె అనిల్ కుమార్, నరసింహ, మీస బీరయ్య, కడారి ఆయిలయ్య, కర్రె రాజు, మ్యాకల నర్సయ్య, కర్రె పావని, కర్రె బీరయ్య, కర్రె శ్రీనివాస్, కర్రె రవి, చిగుర్ల శ్రీనివాస్ పాల్గొన్నారు.



# కార్మికుల సార్వత్రిక సమ్మెకు యూటిఎఫ్ మద్దతు

**హైదరాబాద్,మార్చి26:** దేశంలో ధరల పెరుగుదల, ఉద్యోగాల్లో కోత, ప్రభుత్వరంగ సంస్థల అమ్మకం, కార్మిక చట్టాల్లో మార్పులకు వ్యతిరేకంగా మార్చి 28, 29 తేదీల్లో జరుగుతున్న సార్వత్రిక సమ్మె ను తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టిఎస్ యుటిఎఫ్) సంపూర్ణంగా బలపరుస్తున్నట్లు టిఎస్ యుటిఎఫ్ ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం ఏక పక్షంగా తీసుకొచ్చిన జాతీయ విద్యావిధానం 2020ని రద్దు చేయాలని, ఉద్యోగుల కుటుంబాల సామాజిక భద్రతకు ముప్పుగా పరిణమించిన కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకాన్ని రద్దు చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. కేంద్ర ప్రభుత్వ కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ మార్చి 28,29 తేదీల్లో కేంద్ర కార్మిక సంఘాలు తలపెట్టిన జాతీయ సార్వత్రిక సమ్మెను, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు ఇచ్చిన గ్రామీణ భారత్ బంద్ పిలుపును విజయవంతం చేయాలని టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు నిచ్చింది. సార్వత్రిక సమ్మెకు మద్దతుగా మార్చి 27న జిల్లా, డివిజన్ కేంద్రాల్లో సంఘీభావ ర్యాలీలు నిర్వహించాలని, 28, 29 తేదీల్లో మధ్యాహ్నం సమ్మె ర్యాలీల్లో పాల్గొనాలని నిర్ణయించినట్లు టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె జంగయ్య, చావ రవి ఒక ప్రకటనలో తెలిపారు. ఈాజిఈ కార్యకర్తలు, ఉపాధ్యాయులు అధికసంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.

# భువనగిరి ఆస్పత్రిలో వైద్యుల నిర్లక్ష్యం

## కుని ఆపరేషన్ల కోసం వచ్చిన మహిళల పడిగాపులు

**యాదాద్రి భువనగిరి,మార్చి26:** కుటుంబ నియంత్రణ ఆపరేషన్ల కోసం వచ్చిన మహిళలను వేచిచూసేలా చేసిన వైద్యులు ..తీరా సమాయానికి కాదుపొమ్మంటూ పంపించి వేశారు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్ర ఆస్పత్రిలో చోటుచేసుకుంది. సర్జరీ చేస్తామని చెప్పి సరైన సమయానికి వైద్యులు వెళ్లిపోయారని మహిళలు ఆందోళన వ్యక్తం చేసారు. జిల్లా కేంద్ర ఆస్పత్రిలో శనివారం కుటుంబ నియంత్రణ ఆపరేషన్ క్యాంపు నిర్వహించారు. రెండు మండలాలు అని చెప్పి, తీరా ఒకే మండలానికి చెందిన మహిళకు కుటుంబ నియంత్రణ చేస్తామని డాక్టర్లు చెప్పారు. దీంతో ఆపరేషన్ ఉంటుందని ఉదయం నుంచి ఏం తినకుండా వచ్చిన మహిళలు డాక్టర్లపై గొడవకు దిగారు. ముందే చెబితే వెళ్లేవాళ్లం కదా.. ఇంజక్షన్ ఇచ్చి, వెయిట్ చేపించి తీరా సాయంత్రానికి సర్జరీ చేయమంటారా అంటూ సీరియస్ అయ్యారు మహిళల బంధువులు. అయినా వారి మాటలు పట్టించుకోకుండా డాక్టర్లు ఎవరికి ఆపరేషన్ చేయకుండా వెళ్లిపోయారు. యాదాద్రి భువనగిరి జిల్లాలోని తుర్కపల్లి , రాజాపేట మండలాలకు చెందిన 100కి పైగా మహిళలు కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం శనివారం ఉదయం భువనగిరి ఆస్పత్రికి వచ్చారు. వారిని సంబంధిత మండలాల ఆశా కార్యకర్తలు ఆపరేషన్ కోసం తీసుకొచ్చారు. ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు వారి పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. ఆపరేషన్ కోసం 12 మందికి మత్తు ఇంజక్షన్లూ ఇచ్చారు. అయితే చివరకు డాక్టర్లు ఈ రోజు రాజపేట మండలం వాళ్ళకే కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహిస్తామని, తుర్కపల్లి మండలం వాళ్లకు వచ్చే నెల 5న చేమని ఆశా కార్యకర్తలకు , కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం వచ్చిన మహిళలకు తెలిపారు. దీంతో ఆగ్రహించిన ఆశా కార్యకర్తలు, బాధిత కుటుంబ సభ్యులు ఆసుపత్రి సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. ఆపరేషన్ కోసం వచ్చిన మహిళలు, వారి కుటుంబ సభ్యులు వైద్యుల నిర్ణయం సీరియస్ అయ్యారు. ఉదయం నుంచి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం ఆహారం, వాటర్ సేవించకుండా మహిళలు ఆపరేషన్ కోసమే వెయిట్ చేస్తే సాయంత్రం వరకు కూర్చోబెట్టుకొని ఆపరేషన్ చేయమని అంటే ఎలా అని ప్రశ్నించారు. అసలే ఎండాకాలం చిన్నపిల్లలతో వచ్చి తీవ్ర ఇబ్బందులు పడ్డామని బాధితులు తెలిపారు. ఆశా కార్యకర్తలు తమని టార్గెట్ పూర్తి చేయాలని ఒత్తిడి చేసి, తీరా మహిళలను వారి కుటుంబ సభ్యులను ఒప్పించి ఇక్కడికి కుటుంబ నియంత్రణ ఆపరేషన్ కోసం తీసుకువస్తే ఆపరేషన్ చేయమని డాక్టర్లు చెప్పారన్నారు. ఇప్పుడు మేము తీసుకొచ్చిన మహిళల కుటుంబ సభ్యులు మమ్మల్ని నిలదీస్తున్నారని ఆశా కార్యకర్తలు, పిహెచ్ సిఏఎన్ఎంలు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో ఆస్పత్రిలో కొంతసేపు గందరగోళం నెలకొంది. ఆపరేషన్ కోసం వచ్చిన మహిళల కుటుంబ సభ్యులు, ఆశా కార్యకర్తలు, ఆస్పత్రి సిబ్బందికి మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. డిఎంహెచ్ ఓ సాంబశివరావుని సంప్రదించగా.. మహిళలకు ఆపరేషన్ ముందు నిర్ధారణ పరీక్షలు, వారికి మత్తు పడుతుందా? లేదా ? అని చెక్ చేస్తారని అన్నారు. అంతే కానీ మత్తు మందు ఇచ్చి వైద్యులు వెళ్లిపోయారని అనటం కరెక్ట్ కాదన్నారు. ఆపరేషన్ చేసే వైద్యుడికి ఆరోగ్యం సహకరించకపోవటంతో వచ్చే నెల 5న మళ్ళీ క్యాంపు నిర్వహిస్తామని సాంబశివరావు చెప్పుకొచ్చారు.

# 29న కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం

**తిరుపతి,మార్చి26:** తిరుమల శ్రీవారి ఆలయంలో మార్చి 29వ తేదీన మంగళవారం కోయిల్ ఆళ్వార్ తిరుమంజనం కారణంగా బ్రేక్ దర్శనాలు రద్దు చేసినట్లు టీటీడీ దేవస్థానం ప్రకటించింది. బ్రేక్ దర్శనాల రద్దు నేపథ్యంలో మార్చి 28వ తేదీ సోమవారం సిఫారసు లేఖలు స్వీకరించబడవని టీటీడీ ఒక ప్రకటనలో తెలియజేసింది. ఈ విషయాన్ని భక్తులు గమనించి టిటిడికి సహకరించాలని కోరింది. మరోవైపు తిరుమలలో భక్తుల రద్దీ భారీగా పెరిగింది. వీకెండ్ కావడంతో భారీగా తరలివస్తున్నారు భక్తులు. శ్రీవారి సర్వదర్శనం కోసం బారులు తీరారు. అలిపిరి భూదేవి కాంప్లెక్స్ శ్రీనివాసం, గోవింద రాజ సత్ర సముదాయాల వద్ద సర్వదర్శనం కోసం వేచి ఉన్నారు భక్తులు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092. FILE NO.1349985
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com